

నవతెలంగాణ



1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 28 ఫిబ్రవరి 2023

మర్యాదగా వ్యవహరించాలి : ఎస్పి జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలిస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితుల పిర్యాదులు స్వీకరించి ఎస్పీ మాట్లాడారు. వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా భరోసా కల్పించాలని అన్నారు. బాధితుల సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించి, విచారణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘవిద్రోహక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి అదేశించారు.

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఐనవోలు

డాక్టర్ ప్రీతి(అనస్థీషియా) సైఫ్ వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని, దీనిపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేసింది. ప్రీతి మరణానికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని కేఎంసీ ప్రిన్సిపల్, హెచ్ఓడిని సస్పెండ్ చేసిన తర్వాత సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి లింగయ్య డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్‌లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న రక్షిత మరణానికి కారణమైన రాహుల్‌పై కఠిన చర్యలు, న్యాయ విచారణ జరిపించాలని లింగయ్య డిమాండ్ చేశారు.



ప్రీతి ఘటన పట్ల వెలువెత్తిన నిరసనలు











నవతెలంగాణ-జనగామ

అమ్మాయిలపై జరుగుతున్న ర్యాగింగ్‌ను వెంటనే అరికట్టి ప్రీతి మతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ, టీజీఎస్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ దిష్టిబొమ్మ తో శవయాత్ర చేపట్టి స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు దడిగ సందీప్, అజ్మీర సురేష్ మాట్లాడుతూ... డాక్టర్ ప్రీతి మరణం పై విచారణ జరిపించాలన్నారు. అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రీతిపై సీనియర్స్ ర్యాగింగ్ చేయడం కళాశాల ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని, యాజమాన్యాలు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ర్యాగింగ్ చేసిన సీనియర్స్‌ను సస్పెండ్ చేసి, మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలోని జమున కళాశాలలో రక్షిత అనే అమ్మాయి పై ర్యాగింగ్ చేయడంతో ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ ఇచ్చినా స్పందించకపోవడంతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయిందన్నారు. పోలీసు వారు కళాశాలలు, హాస్టళ్లల అవగాహన సదస్సులు పెట్టి అమ్మాయిలకు రక్షణ కల్పించే విధంగా ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బొట్టు శివ, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తేజవాత్ గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు దూదిపాల రంజిత్ రెడ్డి, పవన్, మోహన్, అరవింద్ పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

గార్ల : సీనియర్ వేధింపులు తట్టుకోలేక అత్మహత్య చేసుకుని మృతిచెందిన పీజీ వైద్య విద్యార్థిని ధారావత్ ప్రీతి ఘటనా కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత డిమాండ్ చేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సీపీఐ(ఎం), ఐద్వా అధ్వర్యంలో సోమవారం స్దానిక నెహ్రూ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ప్రీతీ మరణం పై హై కోర్టు సెట్టింగ్ జడ్జి నేతత్వంలో సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హెచ్ఓడి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతీ కుటుంబానికి ప్రభుత్వం 50లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఐద్వా నాయకులు భాగం లోకేశ్వరావు, సింగం వెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి,ఎస్.ఉమా,అర్ శ్రీనివాస పాల్గొన్నారు.

సీనియర్ విద్యార్థి వేధింపులు భరించ లేక ఆత్మహత్య చేసుకుని మరణించిన పీజీ వైద్య విద్యార్థిని డి ప్రీతీ ఘటనలో ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు భూక్య హరి,భూక్య నాగేశ్వరరావు, మాళోత్ భాను నాయక్ , అజ్మీర వెంకన్న,యం. లోకేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో తెలంగాణ గిరిజన సంఘం, బీఎస్‌పి, తెలంగాణ వైఎస్ అర్, డీవైఎఫ్ఐ,ఎఐఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, ఎల్‌హెచ్‌పిఎస్,సేవాలాల్ సేనా తదితర ప్రజాసంఘాల అధ్వర్యంలో విద్యా సంస్దలను బంద్ చేశారు. అనంతరం స్దానిక నెహ్రూ సెంటర్ లో వేధింపులకు పాల్పడిన సీనియర్ పీజీ విద్యార్థి సైఫ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయకులు మాళోత్ శాంతి కుమార్,యాకుబ్ పాష,జి.సాయి కుమార్, బాబురావు, గుండా వెంకటరెడ్డి, బాదం రాజేష్,యం.సురేష్, రాంబాబు,పూల్ సింగ్,కిషన్,శ్రీను తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ : ప్రీతి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆత్మ హత్యకు కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కోర్టు సెంటర్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు కేలోత్ సాయికుమార్, వెలుగు శ్రావణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థల్లో, యూనివర్సిటీల్లో ప్రిన్సిపాల్, ఛాన్సలర్ ఎప్పటికప్పుడు ఇలాంటి చర్యలపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం, సంబంధిత అధికారులే వహించాలన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు బానోతు సింహాద్రి, వికాస్, సందీప్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మెడికల్ విద్యార్థి ప్రీతి మతికి కారకులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ప్రీతి మతి కారకులను కఠినంగా శిక్షించాలంటూ రాస్తారోకో నిర్వహించారు. ప్రీతి ఆత్మహత్య కాదని ముమ్మాటికి హత్యేనని అన్నారు. సైఫ్ ను ఉరితీయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అజ్మీరా,సురేష్ దరంసోత్ రాజు భూక్యా వెంకటస్వామి, పాద్యా దేవసింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు కొర్ర రఘురాం మాలోత్ శ్రీరాములు, పాద్యా తులసిరాం, సోమ, సూర్య పాల్గొన్నారు.

హన్మకొండ : డాక్టర్ ప్రీతి మృతి ఘటన బాధ్యత ప్రభుత్వాలదేనని ఎస్ఎఫ్ఐడబ్ల్యూ పేర్కొంది. సోమవారం హనుమకొండలోని కాలువ సెంటర్‌ల సీనియర్ మెడికో సైఫ్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదిన విద్యావతి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలలో ర్యాగింగ్ పేరిట ఎంతోమంది అమాయకులు బలి అవుతున్నప్పటికీ ప్రభుత్వాల్లో చలనం లేకుండా పోతోందన్నారు. షీటీమ్స్ ఏర్పాటు చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రసమళ్ళ దీన, ఉపాధ్యక్షురాలు స్వరూప రామ రాధిక ,శ్రావణ పాల్గొన్నారు.

ప్రీతి మరణానికి కారణమైన కాకతీయ మెడికల్ కాలేజీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుని శిక్షించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రీతి గిరిజన బిడ్డ అయినందునే ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యం చేశారన్నారు. మరో ఇంజనీరింగ్ విద్యార్థిని పబ్బోజు రక్షిత ఆత్మహత్య ఘటనలోనూ నిర్లక్ష్యమే కారణమన్నారు. రక్షిత కళాశాలకు ఆరునెలలుగా రావటం లేదని సమస్యను పక్కదారి పట్టిస్తున్న నర్సంపేట ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి అజయ్‌బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్ గౌడ్, ఉపాధ్యక్షులు జె స్వామి, ఈదుల వీరాస్వామి పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ప్రీతి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఇంచార్జి గంగారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రీతి కుటుంబ సభ్యులకు రూ.5 కోట్లు ఎక్సగ్రేషియా ఇచ్చి, డబులు బెడు రూము ఇల్లు నిర్మించి, కుటుంబంలో ఒక్కరి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పీ మండల ప్రధాన కార్యదర్శి చింత అంబేద్కర్, ఎంఎస్‌పి మండల నాయకులు చింత రాజుగౌడ్, నీలం మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ట ప్రశాంత్, చిలుక భరత్, పుట్ట ప్రణయ భాస్కర్, మాచర్ల బాబు,మునిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ర్యాగింగ్ భూతానికి బలైన మెడికో ప్రీతి మతి కారకులను కఠినంగా శిక్షించాలని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. మెడికో ప్రీతీ ఆత్మహత్యకు కారకుడైన సీనియర్ విద్యార్థి సైఫ్, కళాశాల అధికారులను కఠినంగా శిక్షించాలన్నారు. కస్తూర్బా పాఠశాల సిబ్బంది, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని ప్రీతి మతికి కారకుడైన సైఫ్‌ను ఎన్కౌంటర్ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కేంద్రం లో అమరుల వీరుల స్థూపం వద్ద జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, మండల ప్రెసిడెంట్ కొండలు ఉమేష్, జిల్లా సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ వీరస్వామి, డివిజన్ జాయింట్ సెక్రెటరీ యసరాపు భాస్కర్, కుతాటి రమేష్,డివిజన్ కమిటీ మెంబర్ శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : ప్రీతి ఘటన మళ్ళీ పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఐద్వా హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి సాంబరాజు శ్వేతా అన్నారు. సోమవారం అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద ప్రీతిని వేధించిన మతికి కారకులైన నిందితుల్ని ఉరితీయలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు. సీనియర్ మెడికో సైఫ్ వేధింపుల వల్లే ప్రీతి మృతిచెందిందని అన్నారు. కారకులైన కేఎంసి ప్రిన్సిపాల్, హెచ్ఓడిని కఠినంగా శిక్షించాలన్నారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రించలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి మతికి పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. బుడిద రాధ, ప్రేమలత, సుజాత, రాణి, సుకర్ణ, దుర్గ, రవళి, విజయ, లక్ష్మీ, కవిత, యశోద, పాల్గొన్నారు.

నర్సంపేట : మెడికో విద్యార్థి ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్ఓడీలను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం కూడలిలో ప్రీతి మృతి సంఘటనపై సంతాపం తెలుపుతూ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ కేఎంసీ విద్యార్థి ప్రీతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాధకరమన్నారు.ప్రభుత్వం కళాశాల్లో ర్యాగింగ్ నిరోధించడానికి స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నిందుతుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు బుడిగె తిరుపతి, నాయకులు కుదరుపాక ముఖేష్, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

వైద్య విద్యార్థిని ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వంలో బాలాజీ విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ప్రీతి సంతాప సభకు ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అధ్యక్షత వహించగా మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కల్లెపెల్లి ప్రణయదీప్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పార్ధసారధి, ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కట్ల రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, సుబాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ర్యాగింగ్‌కు బలైన మెడికల్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి, ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, నిందితులకు కఠిన శిక్ష విధించాలని, ర్యాగింగ్ చట్టాలు విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన డీవైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవత విలువలు లేని అనాలోచిత విదానాలు ఆత్మహత్యలకు కారణమైతే కొంతమంది రాజకీయ నాయకులు లవ్ జిహాద్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు. నాయకులు రవి, సునీల్ సుధాకర్, రమేష్, చంటి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థిని, గిరిజన బిడ్డ మెడికో ప్రీతి మరణం బాధాకరమని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ కన్వీనర్ మాడూగురి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. సోమవారం సంక్షేమ భవన్ ముందు ప్రీతికి సంతాపం తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ములుగు మండలం జాయింట్ కన్వీనర్ ఏళ్ల మధుసూదన్, గో కన్వీనర్లు గుల్లగట్టు సంజీవ, అన్నవరం రవికాంత్ జేఏసీ నాయకులు , కలాలి మొగిలి, బోడ కుమారస్వామి, వినాయక్ రాజు, సజన్, రాము పాల్గొన్నారు.

కాటారం : వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థిని మతుని నిరసిస్తూ కాటారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా శ్రీకాంత్ నాయక్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కడారి విక్రమ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ఇంచార్జ్ రుబిన్ నాయక్, దేవసింగ్, ప్రశాంత్ పాల్గొన్నారు.









మాది కుటుంబపాలనే..

• ప్రజలంతా మా కుటుంబమే : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి, వేలేరు

మాది కుటుంబపాలనేనని, తెలంగాణ ప్రజలంతా మా కుటుంబమేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హన్మకొండ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు మండలం సోడాశపల్లిలో రూ150 కోట్లతో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4 కోట్ల తెలంగాణ ప్రజలంతా మా కుటుంబమేనన్నారు. 65 లక్షల మందికి రైతులకు రూ.64 వేల కోట్ల రైతుబంధు కింద పెట్టుబడులను ఇస్తున్నామన్నారు. రైతులంతా మా కుటుంబసభ్యులేనన్నారు. 45 లక్షల మంది పెద్దవాళ్లకు ఫించన్లు ఇస్తున్నామని, వారందరికీ సీఎం కేసీఆర్ కొడుకులాంటోడని, అందుకే మేమంతా ఒకే కుటుంబమన్నారు. 12 లక్షల మందికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద పెండ్లి కానుకలు ఇచ్చి సీఎం కేసీఆర్ మేనమామ అయ్యారన్నారు రాష్ట్రంలో 970 గురుకులాల్లో 6 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, అందులో ఒక్కొక్కరిపై రూ.1.20 లక్షలు ఖర్చు చేస్తున్నామని, ఆ విద్యార్థులకు సీఎం కేసీఆర్ తాత అయ్యాడన్నారు. అందుకే మాది కుటుంబపాలన అన్నారు. మాకు కులం లేదు, మత పిచ్చి లేదన్నారు. వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రం సిఎం కేసీఆర్ ముందుచూపుతో హర్యాన, పంజాబ్‌తో పోటీ పడుతున్నాయన్నారు. మాది ముమ్మాటికీ కుటుంబపాలనే అన్నారు.

ఇదే ఐక్యతను ప్రదర్శిస్తే లక్ష మెజార్టీ : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రాజయ్య, కడియం శ్రీహరిలు పట్టుపట్టి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశారన్నారని, వీరు ముగ్గురు ఐక్యతతో పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీ వస్తదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వీరు ముగ్గురు పార్టీకి విధేయులేనన్నారు. గిరిజన తండాల గ్రామపంచాయతీల భవన నిర్మాణానికి ఈ నియోజకవర్గంలో ఎక్కువ నిధులిచ్చినందుకు మంత్రి సత్యవతికి గట్టిగా చప్పట్లు కొట్టాలన్నారు.

తండా పంచాయతీలకు రూ.40 కోట్లు : మంత్రి సత్యవతి రాథోడ్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని తండా పంచాయతీల భవన నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ముగ్గురు అపార అనుభవమున్న నేతలున్నారన్నారు. 'కడియం' తన హాయంలో రాష్ట్రమంతా అభివృద్ధి ఒక ఎత్తయితే, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఒక ఎత్తన్నారు.

అభివృద్ధికి అండగా వుంటా : ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నాకు రాజకీయ జన్మనిచ్చింది స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గమని, నియోజకవర్గ అభివృద్ధికి అండగా వుంటానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. వేలేరు, చిల్పూర్ మండల కార్యాలయాల కాంప్లెక్సుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. 4 మండలాలను కలుపుతూ డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులివ్వాలన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఛాగల్, శివునిపల్లి కలిపి మున్సిపాల్టీ చేయాలన్నారు. గతంలో గజ్వేల్ లోని ప్రజ్ఞాపూర్, స్టేషన్‌ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీలు మంజూరైనా ఇంకా పెండింగ్‌లోనే వున్నాయన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలన్నారు. మరో రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల మొదటి, రెండో, మూడో దశలు పూర్తవుతాయన్నారు. మల్లన్నగండి వద్ద లిఫ్టు ఏర్పాటు విషయంలో సిఎం దృష్టికి తీసుకురాగా రూ.104 కోట్లను మంజూరు చేశారన్నారు.

రెండు పంటలకు సాగునీరు : పల్లా

కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక దేవాదుల ప్రాజెక్టుతో స్టేషనియోజకవర్గానికి 90శాతం అందిందని, ఇప్పుడు శంకుస్థాపన చేస్తున్న 3ఎత్తిపోతల పతకాలు పూర్తయితే వచ్చే ఆరునెలల్లో రెండు పంటలకు సాగునిరు అందుతుందని రైతుబందు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎగువప్రాంతమైన ఘన్‌పూర్ నియోజకవర్గంలో గతంలో నీటి కరువుండేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టుపై దృష్టి కేంద్రీకరించడంతో సాగునీరు అందుబాటులో కొచ్చిందన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ పర్యటించినప్పుడు ప్రజలు మద్దతిచ్చారన్నారు. నేడు రెండు కొత్త మండలాల అభివృద్ధికి నిధులిచ్చారని కొనియాడారు.

నియోజకవర్గ ప్రజలే దేవుళ్లు : ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య

నా నియోజకవర్గ ప్రజలే నాకు దేవుళ్లని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య అన్నారు. ఇనుపరాతి గుట్టల్లో 4 వేల ఎకరాల్లో జూ పార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాల్టీగా ప్రకటించాలన్నారు. నియోజకవర్గంలోని తండాల పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ. 40 కోట్లు మంజూరు చేసిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ రైతు కృతజ్ఞతా సభ విజయవంతం

నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సోమవారం హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో పర్యటించారు. రూ.125 కోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. రూ.103కోట్లతో చేపట్టనున్న 3 సాగునీటి లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేయడంతోపాటు వివిధ అభివద్ధి పనుల ప్రారంభోత్సవం చేసారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అద్యక్షతన బీఆర్ఎస్ రైతు కతజ్ఞతా సభలో కేటీఆర్ మాట్లడారు. వేలేరు, ధర్మసాగర్, చిల్పూరు, భీమదేవరపల్లి స్టేషన్ ఘన్పూర్ నియొజకవర్గ, జనగామ జిల్లా నుండి మొత్తం యాభై వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వేలేరు, ధర్మసాగర్, చిల్పూర్ మండలాల్లోని ఎగువ ప్రాంత గ్రామాలకు సాగునీరు అందించేందుకు రూ.103 కోట్ల అంచనాతో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పైపు లైన్‌లను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటగా గండిరామారం రిజర్వాయర్ వద్ద పంప్‌హౌస్ నిర్మాణం, గండిరామారం రిజర్వాయర్ నుండి కన్నారం ట్యాంక్ వరకు పైప్ లైన్ నిర్మాణంతో పాటు కన్నారం వద్ద లిఫ్టు నిర్మాణం చేపట్టనున్నారు.రెండోది గుండ్లసాగరం వద్ద పైప్ లైన్ నిర్మాణంతో పాటు లిఫ్ట్ నిర్మాణం చేపట్టి లోక్యతండా చెరువు నింపడం ద్వారా వేలేరు, కమ్మరిపేట, బండతండా, మాటుతండా, చింతలతండా, ఎర్రబెల్లి, నారాయణగిరి, ముప్పారం గ్రామాల రైతులకు పైప్ లైన్ ద్వారా సాగునీరు అందుతుంది. మూడో లిఫ్ట్ ఉప్పుగల్-నష్కల్ రిజర్వాయర్ వద్ద నిర్మించి గ్రామాలకు సాగునీరు అందజేస్తారు.


అంతా గులాబీమయం...


మంత్రి కేటీఆర్ పర్యటనతో వేలేరు మండలం గులాబీమయమైంది. షోడాషపల్లి నుండి సభాస్థలం వరకు దారి పొడవునా ఫ్లెక్సీలు, బీఆర్ఎస్ జెండాలతో నిండిపోయింది. అలాగే సభాప్రాగణం మంత్రి కేటీఆర్ స్వాగత ఫ్లెక్సీలు, బ్యానర్లతో కళకళలాడింది. భారత రాష్ట్ర సమితి రైతు కతజ్ఞత సభ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీలు పసునూరి దయాకర్, కవిత, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వినయభాస్కర్, శంకర్నాయక్, ఒడితల సతీశ్‌కుమార్, గండ్ర వెంకటరమణరెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, వివిధ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ఘనస్వాగతం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హెలికాప్టర్‌లో సోడాషపల్లి రైతువేదిక వద్దకు మధ్యాహ్నం 1.55 గంటలకు చేరుకోగానే మంత్రి సత్యవతి రాథోడ్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్, రైతుసమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి కేటీఆర్ వెంట మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు దయాకర్, కవిత, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాత మధుసూదన్, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, జడ్పీ ఛైర్మన్లు డాక్టర్ సుధీర్‌కుమార్, గండ్ర జ్యోతి, పాగా సంపత్‌రెడ్డి, కుసుమ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 28 ఫిబ్రవరి 2023





కేటీపీపీలో జేఏసీ నిరసన @ 3వరోజు

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం(కేటీపీపీ)లో సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపారు. 2022 వేతన సవరణ పీఆర్సీ బిల్లును ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. మూడు రోజులుగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. కేటీపీపీ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు.

గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ గొర్రెలకు మేకలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఉచిత నట్టల నివారణ మందును గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములకల శోభ రవీందర్‌రెడ్డి, గొర్రెల మేకల కాపరి దారులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ వలలో రెవెన్యూ ఆఫీసర్...

- లంచం తీసుకుంటూ పట్టుబడిన సర్వేయర్
- అవినీతి ముసుగులోరెవెన్యూ శాఖ
- ఏసీబీ దాడులతో ప్రభుత్వ శాఖల్లో కలకలం





నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గత కొద్ది రోజుల క్రితం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన ఏసీబీ దాడుల సంఘటన మరువకముందే సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ అధికారులకు మరో అవినీతి చేప చిక్కింది. తహశీల్దార్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ సర్వేయర్ బొచ్చు మహేందర్ రైతు వద్ద రూ. 10వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. కాగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఏసీబీ దాడులు సంచలనం సృష్టించాయి. గత నెలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖలో ఇద్దరు ఇంజనీర్లు ఏసీబీ చిక్కారు. నెలలోపు మరో అవినీతి అధికారి చిక్కడంతో ఏటూరునాగారం ఏజెన్సీలో అవినీతి అక్రమాల బాగోతం ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏసీబీ ఇన్‌చార్జీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం. ఏటూరునాగారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి మనోమర్‌రావుకు చెందిన 30 ఎకరాల వ్యవసాయ భూమి మండలంలోని కోయగూడ ఎల్లాపూర్, రామన్నగూడెం, ఏటూరునాగారం శివారు ప్రాంతాల్లో ఉంది. ఇందులో అతని కూతురికి 5.34 ఎకరాల భూమి ఇచ్చాడు. ఆ భూమిని పక్కన ఉన్న రైతులు ఆక్రమించుకున్నారని సర్వే చేయాలని గతేడాది మేలో మీసేవాలో దరఖాస్తు చేసుకున్నాడు. అప్పుడు సర్వే చేసి న రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టకుండా వదిలేశారు. అనంతరం మనోహర్‌రావు అమెరికా వెళ్లిపోయాడు. ఆ తర్వాత జనవరిలో వచ్చిన మనోహర్ తన కుమార్తెకు ఇచ్చిన భూమిని పక్క రైతులు మళ్లీ ఆక్రమించుకున్నారని సర్వే చేయాలని మీసేవలో దరకాస్తు చేసుకున్నాడు. తహశీల్దార్ కార్యాలయం, సర్వేయర్‌ను పదేపదే వేడుకు న్నా సర్వే చేయలేదు. ఈక్రమంలో సర్వేయర్ బొచ్చు మహేం దర్‌ను కలవగా రూ. 10వేలు ఇవ్వా లని ఒప్పందం కుదు ర్చుకున్నాడు. సోమవారం మండలం లోని కోయగూడ-ఎల్లాపూర్ గ్రామ శివారు భూ ములను సర్వే చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని తాళ్లగడ్డ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయం సమీపంలో రూ.10వేలు ఇస్తుండగా పట్టుకున్నారు. ఈ నెల 4న ఏసీబీకి మనోహర్ రావు ఫిర్యాదు చేశాడని, రెక్కీ నిర్వహించి సర్వేయర్‌ను పట్టుకున్నామని, నేడు కోర్టులో రిమాండ్‌కు పంపనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ విభాగం బీరువా, అతని వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి కార్యాల యంలో తనిఖీలు చేపట్టారు. నెలన్నర రోజుల్లోనే రెండు సార్లు ఏసీబీ దాడులు జరగడంతో అవినీతి అధికారుల గుండెల్లో అలజడి మొదలైంది. ఏసీబీ దాడుల్లో సీఐ శ్యాం, శ్రీను, రవి పాల్గొన్నారు.

పేదలకు వరం కంటి వెలుగు

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





నవతెలంగాణ-భూపాలపల్లి

అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కంటివెలుగు పేదలకు వరం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు వేశాలపల్లి గ్రామంలో బస్తి బాట కార్యక్రమంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 11వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైడ్ డ్రెయిన్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తే సైడ్ డ్రెయిన్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వేశాలపల్లి నుండి పుల్లూరి రామయ్య పల్లి గ్రామం వెళ్ళే చెరువు కట్ట పై గ్రావెల్ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 11వ వార్డు కౌన్సిలర్ బానోతు రజిత జుమ్మలాల్, మున్సిపల్ కమిషనర్ అవినాష్, కౌన్సిలర్లు పిల్లలమర్రి శారద నారాయణ, ముంజాల రవీందర్, నూనె రాజు, జక్కం రవికుమార్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా నాయకులు గడ్డం కుమార్ రెడ్డి పైడిపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ

కంటి వెలుగు కార్యక్రమాన్ని పోలిస్ అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్స్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి పరీక్షల తీరుతెన్నులపై సంబంధిత అధికారులు, కంటి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి కంటి అద్దాలు, మందులను అందజేసారు. నిత్యం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు, ఎస్పి ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, బండ సతీష్, సంతోష్, డాక్టర్లు, ఉమాదేవి, భాస్య, నర్మద, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య కేసులో ఇద్దరు యువకుల అరెస్ట్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రానికి చెందిన యువతి ఆత్మహత్య కేసులో ఇద్దరు యువకులను అరెస్టు చేసి వరంగల్ పోలిస్ స్టేషన్‌కు తరలించినట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్ కాలనీ ఏబ్బోజు శంకరాచారి, రమాదేవిల కుమార్తె సబ్బోజు రక్షిత (20) వరంగల్ నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ మూడో సంవత్సరం చదువుతోంది. నాలుగు రోజుల కింద ఇంట్లో నుంచి రక్షిత ఎక్కడికో వెళ్లిపోయింది. దీతో ఈ నెల 22న ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మరల 24న ఆమె ఆచూకి లభ్యమైంది. అయితే, తన స్నేహితులతో దిగిన ఫోటోలో ఇన్స్టాగ్రామ్‌లో ఓ వ్యక్తి పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో రక్షిత ఆత్మహత్యకు ప్రధానంగా ఆమె ఫోటోలో ఇన్‌స్టాగ్రామ్ పోస్టుతో వైరల్ అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి జిల్లాకేంద్రంలోని హనుమాన్ నగర్‌కు చెందిన జశ్వంత్, అలాగే కారల్ మార్క్ కాలనీకి చెందిన రాహుల్ ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. రాహుల్‌తోనే దిగిన ఫోటోలు వైరల్ అవ్వడంతో ఆత్మహత్యకు దారి తీసింది. అయితే, ఇన్‌స్టాగ్రామ్ పోస్టు చేసిందెవరనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆ దిశగా పోలీసులు విచారణ చేపడుతున్నారు. కాగా, అరెస్ట్ చేసిన ఇద్దరు యువకులను మట్టెవాడ ఠాణాకు తరలించినట్లు ఎస్సై రామకష్ణ వెల్లడించారు. రక్షిత మతితో జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్ కాలనీలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



మార్చి 7నుండి నాగులమ్మ మహా జాతర

- ఆలయ ట్రస్టీ రామకష్ణ స్వామిజీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట(లక్ష్మీనర్సా పురం) శ్రీనాగులమ్మ మహాజాతర మార్చి 7 నుండి 11 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ బాడిశ రామకృష్ణ స్వామీజీ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్ తెలిపారు. సంబంధిత తేదీల షెడ్యూల్ ప్రకటించి పోస్టర్ ఆవిష్కరించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రెండేళ్లకోసారి శ్రీనాగులమ్మ మహా జాతర నిర్వహించడం 20ఏండ్లుగా జరుగుతందన్నారు. 2023 మార్చి 7 నుండి 11 వరకు మహా జాతర ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. 7న మండె మెలుగుటతో ప్రారంభమై 11న వనదేవతల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని తెలిపారు. మహాజాతరకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి భారీగా ఆదివాసీ గిరిజనులు తరలిరాన్నారని, ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సందర్శకులు పెద్ద ఎత్తున పాల్గొని మహా జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతర ఐదు రోజుల ఉత్సవాల్లో భాగంగా ఆదివాసి సంస్కృతి ఉట్టి పడే విధంగా కార్యక్రమాలు, ఫోక్ డాన్సర్ జాను లిరి బందంతో ఆట పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాడిశ నాగ నవీన్, కొమరం ధనలక్ష్మి, ముయబోయిన శివ, సోడి శ్రీను, కొమరం గాయత్రి, కుర్సం హేమలత, కొమరం పాపారావు, ఇర్ప నాగలక్ష్మి, బాడిశ లక్ష్మి, స్వరూప, కొమరం మాధవరావు, పూజారులు వడ్డేలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి

- పెండింగ్ అర్జీలు సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి(స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. 11 భూమి సమస్యలు, 1 ఒంటరి మహిళా,1 వితంతు పింఛన్ ఇతర సమస్యలపై 16 మొత్తం 29 దరఖాస్తులు రాగా స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువలు పునరుద్ధరించాలని, చెరువుల పూడికతీత కార్యక్రమం ప్రతి మండలంలో చేపట్టాలని మండలాల స్పెషల్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో చివరన ఉన్న పంట పొలానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పౌష్టికార లోపం ఉన్న పిల్లలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందించాలని సూచించారు. కంటి వెలుగులో కంటి పరీక్షలు, అద్దాల పంపిణీపై నివేదిక రూపొందించి అందించాలన్నారు. ఏజెన్సీ మండలాల్లో ఐటీడీఏ పరిధి గ్రామాల్లో మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహణపై సర్పంచ్‌ల నివేదిక తీసుకోవాలని అన్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి మండలంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని సూచించారు. మండలాలకు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు ఎంపీలు ఒకరోజు బస చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ కే రమాదేవి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, జెడ్పీ సీఈవో ప్రసూణరాణి, డీఎంహెచ్‌ఓ అప్పయ్య, డీపీఓ కె వెంకయ్య, సీపీఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీసీఓ సర్దార్ సింగ్, డివైహెచ్‌ఓ విజయభాస్కర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి పి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 25 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు తెలిపారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, సీపీఓ కె.శామ్యూల్ డీఆర్‌డీఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జిఓ -58 అమలు చేయాలి : వ్యకాస

నవతెలంగాణ - ములుగు

2014లో అప్పటి అప్పటి ప్రభుత్వం జీవో- 58 అమలు చేయగా కొన్ని సవరణలు చేస్తూ ఆపివేశారని, వెంటనే జీఓను అమలు చేయాలని, ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని వ్యకాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు సూడి కష్ణారెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లా పస్రా గ్రామంలో 109 సర్వే నెంబర్ లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసె వేసుకొని ఉంటున్నారన్నారు. వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని అన్నారు. 30ఏండ్లుగా భూమి కోసం పేద ప్రజలు పోరాటం చేస్తున్నారని అన్నారు. ఇద్దరు భూస్వాములు అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దుచేసి పేద ప్రజలకు పంచాలన్నారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోద్దిల చిట్టిబాబు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొంది రాజేష్, నాయకులు అంబాల మురళి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి'

నవతెలంగాణ - ములుగు

నిరుపేదలైన అర్హులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని కోరుతూ సోమవారం ములుగు పట్టణంలోని నిరుపేదలు ములుగు తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామికి వినతి పత్రం అందించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా సిద్ధం చేసి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం ములుగు పట్టణానికి డబుల్ బెడ్ రూములు 96 ఇండ్లు మంజూరు అయితే అవి ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల వరకు కూడా పూర్తి అయ్యే పరిస్థితి లేదన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, జాబితా సిద్ధం చేసి అర్హులకు ఇవ్వాలన్నారు. లేంటే ఉద్యమాలను ఆపే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగోజు రత్న, ఎండీ జరీనా, సువార్త, ఎండి షమీనా, పారనందుల విజయ, రాజు, సులోచన, రమ, తదితరులు పాల్గొన్నారు.

నేడు రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లా కేంద్రంలో జరిగే రేవంత్ రెడ్డి హాత్‌సే హాత్ జోడయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడారు. సోమవారం రాత్రి 9 గంటలకు కాసింపల్లి గ్రామానికి రేవంత్‌రెడ్డి రానున్నారని, అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 7 గంటలకు కేటీకే - 5 ఇంక్లైన్ వద్ద సింగరేణి కార్మికులతో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం అక్కడి నుండి కాసింపల్లి గ్రామానికి చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం భోజనం విరామం అనంతరం సాయంత్రం 4 గంటలకు కాసింపల్లి గ్రామం నుండి యాత్ర ప్రారంభమై సెగ్గంపల్లి, జంగేడు, రాంనగర్, ఎల్బీనగర్, లక్ష్మీనగర్, రాజీవ్ గాంధీ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకుంటుందన్నారు. సాయంత్రం 7 గంటలకు అంబేద్కర్ సెంటర్‌లో జరిగే పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో రేవంత్ రెడ్డి మాట్లాడతారని తెలిపారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కటౌట్లు, ఫ్లెక్సీలు తొలగించాలి

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఇటీవల కేటీఆర్ సభ నేపథ్యంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ కటౌట్లు, ఫ్లెక్సీలు, తోరణాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లికి రేవంత్ రెడ్డి రానున్నారని అన్నారు. అంబేద్కర్ సెంటర్‌ల జరిగే పబ్లిక్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని, స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు, తోరణాలను తొలగించాలని కోరినా తొలగించలేదని, ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యేకు ఏజెంట్లుగా పనిచేయడం సరికాదన్నారు. వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి నాయకుడు పసునూటి రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, అంబాల శ్రీనివాస్, రవీందర్, మహేందర్, రజినీకాంత్, రంజిత్, పద్వి చరణ్, కిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సింగరేణి ఖాళీ క్వార్టర్స్ కేటాయించాలి

- ఎస్ఓటు జిఎంకు వినతి



నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు ఇప్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య మాట్లాడుతూ.. చాలీచాలని, నెలలో ఎప్పుడు వస్తాయో తెలియని వేతనాలతో సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులు బతుకీడుస్తున్నారని అన్నారు. ఇంటి అద్దెలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో సుమారు 1700మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా బొగ్గు ఉత్పత్తిలో భాగస్వాములైనప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులు పావలా వంతు ప్రతిఫలం కూడా నోచుకోవడం లేదన్నారు. ఏరియాలో కొత్త క్వార్టర్లు నిర్మితమైన తరుణంలో కనీసం ఖాళీ అయ్యే బారెక్‌లనైనా వారికి కేటాయించి న్యాయం చేయాలని కోరారు. కార్మికులకు ఐదు సంవత్సరాలుగా సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వకపోవడంతో లెక్కలు తెలవక అయోమయానికి గురవుతున్నారని అన్నారు. ప్రతి నెలా 7న రావాల్సిన జీతం నెలాఖరి వరకు కాంట్రాక్టర్ చెల్లించడం లేదని అన్నారు. స్పందించిన ఎస్ఓటు జీఎం కాంట్రాక్టర్ ను పిలిపించి మాట్లాడతానని, క్వార్టర్ల విషయం పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రమేష్, మహేందర్, ఐలయ్య, లక్ష్మి, స్వామి, సుధాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

నల్లెల్ల కుమారస్వామికి ఘన నివాళి



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం మదనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లెల్ల కుమారస్వామి సంతాప దినం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ నాయకుడు ములుగు జిల్లా సాధన కోసం అహర్నిశలు పని చేసి పేద ప్రజలకు నిత్యం,అనునిత్యం అందుబాటులో ఉండి సేవ చేసిన మహా నాయకుడు కుమారస్వామి అని కొనియాడారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. అలాగే కుమారస్వామి కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క కుమారుడు సూర్య పరామర్శించారు. ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ములుగు జిల్లా సీనియర్ నాయకులు, కాంగ్రెస్ డీసీసీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బొల్లు విజయ దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కుమారస్వామి సంతాప సభ ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు అర్రెం లచ్చు పటేల్, కామారం సర్పంచ్ రేగా కళ్యాణి, మాజీ సర్పంచులు ముజఫర్ హుస్సేన్, లంజపల్లి నరసయ్య, బెజ్జూరి శ్రీనివాస్, కొర్నెబెల్లి లక్ష్మీ నరసయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు రంగరబోయిన జగన్, యానాల సిద్దిరెడ్డి, భాషబోయిన రమేష్, లాలయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మను పాక సాంబయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో ఎస్ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్ల ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్, ఫేస్బుక్ ఇతర ఆప్ లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. అనవసర లింకులు క్లిక్ చేయొద్దని, ఓటీపీ నెంబరు ఎవరికి చెప్పొద్దని అన్నారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్ లకు దూరంగా ఉండాలని అన్నారు. అనుకోకుండా బ్యాంకు ఖాతా నుంచి డబ్బు పోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేస్తే సంబంధిత అకౌంట్ ను ఫ్రీజ్ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీస్ జాజ సాంబయ్య, పోలీసులు పూజారి రమేష్, అప్పల రమేష్, కిషన్ పాల్గొన్నారు.



పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వారిపై కేసు

నవతెలంగాణ-వాజేడు

పరిమితికి మించి అధిక మంది కూలీలను తరలిస్తున్న బొలెరో వాహన యజమానులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. సోమవారం మండల పరిధి జగన్నాథ పురం వై జంక్షన్ వద్ద ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. అధికమంది కూలీలతో పరిమితికి మించి తరలిస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేసి, సదరు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మిర్చి కోతకు వెళుతున్న కూలీలు పరిమితికి మించి ఒకే వాహనంలో ప్రయాణించ్తొన్నారు. ప్రమాదం జరిగే అవకాశం వుందని, సదరు వాహనాలపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

దామరకుంట ఉపసర్పంచ్‌గా సందీప్

నవతెలంగాణ - కాటారం



కాటారం మండలం లోని దామరకుంట ఉప సర్పంచ్‌గా అరోవ వార్డు మెంబర్ ఇ సందీప్ ఎన్నికయ్యారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నిక జరిగింది. పోటీలో రెండవ వార్డ్ మెంబర్ తిరుపతి కి రెండు ఓట్లు రాగా, సందీప్‌కు ఐదు ఓట్లు రావ డంతో రిటర్నింగ్ అధికారి గంగాధర్ ప్రకటించారు. దామరకుంట సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేయడంతో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సస్పెండ్ చేశారు. ఉప సర్పంచ్‌గా ఉన్న ఆకుల చంద్రశేఖర్ ను ఇన్‌చార్జి సర్పంచ్ గా నియమించారు. ఇన్‌చార్జ్ ఉపసర్పంచిని ఎన్నుకోగా ఆరో వార్డు మెంబర్ సందీప్ ఎన్నికయ్యారు. సందీప్‌ను ఎన్ఎస్‌సిఐ జిల్లా నాయకులు జి శివసాయికృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చంద్రశేఖర్, యువజనశాఖ అధ్యక్షులు బాపు యాదవ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మరక్షణకు కరాటే దోహదం : జెడ్పీటీసీ

నవతెలంగాణ- వెంకటాపురం

ఆత్మరక్షణకు కరాటే దోహద పడుతుందని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. ఏటూరునాగారంలో నిర్వహించిన సూర్య షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం అభినందించారు. 60 మంది పోటీల్లో పాల్గొన్నారు. 32 మంది గోల్డ్ మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజన్సీ విద్యార్థులకు శిక్షణను అందిస్తున్న కరాటే మాస్టర్ గొంది హనుమంతరావు ,డైరెక్టర్ సురేష్ సేవలు మరువలేనివని అన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాలను జెడ్పీటీసీ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి రఘురావన్ సందర్శించారు. పిల్లలు, టీచర్లతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఆయన వెంట సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు శోభ సంతోషి సారక్క, అంజలి, డాక్టర్ జగదీష్, కారోబార్ రాజమౌళి పాల్గొన్నారు



'సమయపాలన పాటించకుంటే చర్యలు'

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండలంలోని అంగన్ వాడి కేంద్రాలు సమయపాలన పాటించకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ నరసింహమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని వల్లేంకుంట గ్రామ అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో చిన్నారులకు,గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పోషకాహర పదార్థాల సరఫరా వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. రోజువారీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నరేశ్, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి అర్చరీ పోటీలకు ఆర్‌డీఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

కల్లెడ ఆర్‌డీఎఫ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి ఆర్చరీపోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జనార్ధన్, కోచ్ ప్రభీర్ దాస్‌లు తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ఈనెల 26న హైదరాబాద్ కొల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ఆర్చరీ పోటీల్లో సముద్రాల అఖిల్, కోల అచ్యుత్ అత్యుత్తమ ప్రదర్శనతో మార్చి 7 నుండి 13 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈసందర్భంగా వారిని ప్రిన్సిపాల్ జనార్ధన్, ఏఓ యాకాంబ్రం, వైస్ ప్రిన్సిపాల్ రాజు,రమేశ్,మూర్తి,బిక్షపతి, మహేందర్, సునీత, శ్రీలత, అధ్యాపక బృందం అభినందించారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

హనుమకొండ, వరంగల్

మంగళవారం 28 ఫిబ్రవరి 2023





విజ్ఞాన భారతిలో సైన్స్ నమూనాల ప్రదర్శన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం విద్యార్థులు 50 సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థులు నూతనఆవిష్కరణలు చేయాలన్నారు.బాల్యం నుండే సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సంపత్, రమేష్, మౌనిక పాల్గొన్నారు.

క్రీడలతో మహిళల్లో మానసికోల్లాసం : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

మహిళలల్లో మానసిక ఉల్లాసం కలుగజేసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా క్రీడోత్సవాలు నియోజకవర్గ వ్యాప్తం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలమైదానంలో పలు రకాల క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో క్రీడల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. పట్టణంలో మార్చి 2వ తేది వరకు మండల, పట్టణ స్థాయి క్రీడలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, జెడ్పీఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్న, ఎంపీపీ మోతె కలమ్మ, కౌన్సిలర్ దార్ల రమాదేవి, రాయిడి కీర్తి, గందె రజిత, వేల్పుగొండ పద్మ, డాక్టర్ భారతీ, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతీ, మాజీ జెడ్పీటీసీ పెండెం రాజేశ్వరీ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, బీఆర్ఎస్‌వీ జిల్లాఅధ్యక్షులు గోనె యువరాజులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల క్రీడలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా మొదటగా బుధరావుపేట గ్రామంలో మహిళా క్రీడా ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో ఉన్న ఐక్యతను వెలిక్కి తీయడానికి వ్యక్తిగతంగా మహిళ క్రీడలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతఏడాది మహిళా క్రీడా ఉత్సవాలలో 4వేలమంది పైచిలుకు మహిళలు పాల్గొన్నారని, ఈ సంవత్సరం మహిళలలో చైతన్యం పెంపొంది 8 వేలమంది క్రీడలలో పాల్గొంటున్నట్టుగా వారు తెలిపారు. మండలాల వారీగా రానున్న నాలుగురోజులు క్రీడలు నిర్వహించి గెలుపొందిన జట్లకు నియోజకవర్గంలో మళ్లీపోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు, మహిళా జట్లకు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బోడపూలు భారతి, సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపీడీవో సుమనవాణి, పంచాయతీ కార్యదర్శి రజిత, తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మార్చి 8న ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్సీహాస్టల్లో నిర్వహిస్తున్న క్రీడలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారం భించి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉత్తేజానికి ఎంతగానో దోహదప డతాయని, మండలంలోని ప్రతీ మహిళ క్రీడలలో పాల్గొని స్నేహపూర్వకంగా ఆడుకోవాలని కోరారు. క్రీడలతో మనసుప్రశాంతంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, ఎంపీడీవో విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, పిఈడిలు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు, ఏపీవో సునీత, మండలంలోని ఇతర గ్రామ సర్పంచులు, ఇతర గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో వృద్ధులు కలెక్టరేట్‌కు రావద్దు



కలెక్టర్ డాక్టర్ బి.గోపి

నవతెలంగాణ-వరంగల్

ఎండాకాలం అయిపోయేవరకు వద్దులు కలెక్టరేట్ రాకుండా ఏ శాఖకి సంబందించిన వినతిపత్రాన్నిఅక్కడి మండల కార్యాలయ అధికారికి ఇవ్వాలిసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. సోమవారం జిల్లాకలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి అదనపుకలెక్టర్ లోకల్ బాడీ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట, ఆర్డీవో మహేందర్ జి, సంబంధిత జిల్లాఅధికారులతో కలిసి ప్రజావాణి కి వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల విన్నవించడం కొరకు విచ్చేసిన ప్రజలనుండి కలెక్టర్ దరఖాస్తుల స్వీకరించి పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ ఎండలు మొదల య్యాయని, గ్రామాల నుండి కలెక్టరెట్ కి వచ్చి వృద్దులు తమ సమస్యలను తెలపడానికిబదులు వారి మండల కార్యాలయానికి వెళ్లి అక్కడి అధి కారులకు తమ వినతులను ఇవ్వాలిసిందిగా కోరారు. వృద్దులు ఇచ్చినవినతి పత్రా లను ప్రత్యేకంగా కలెక్టరెట్ కి తెప్పించు కుంటామని సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలం అయిపోయేంతవరకు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవలిసిందిగా కలెక్టర్ కోరారు.

భూమికి సంబంధించిన సమస్యలు-20, ఎంజీఎం-01,ఎస్సీ కార్పొరేషన్-04, జిడబ్ల్యుఎంసీ -04,పోలీస్ కమిషనర్-02,ఆర్డీవోవరంగల్07,ఈ సెక్షన్స్ సూపరింటెంట్ -02,డి డబ్ల్యు ఓ 02,డిపిఓ-01,బీసీ వెల్ఫేర్ 01, డిటి 01,ఎడిషన్ కలెక్టర్ రెవెన్యూ 01, ఈ సెక్షన్ సూపరిండెంట్ 02,డిపిఓ 01,ప్రజావా ణిలో అనేక సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని చెప్పారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి విరాళం



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని చారిత్ర,క శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి రూ.1,25,116 లు విరాళాన్ని అందజేశారు. సోమవారం బిల్లా సుధీర్‌రెడ్డి-ఉషశ్రీ దంపతులు ఆలయానికి హాజరుకాటగా ఆలయ అర్చకులు పూర్ణకుంభం, పూలమాలలతో ఘనస్వాగతంపలికారు. ఈసందర్భంగా ఆలయంలో సుధీర్‌రెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బిల్లా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల పునఃప్రతిష్ఠకు కృషి చేస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని పేర్కొన్నారు. మానవ జీవితంలో ఒడిదుడుకులు సహజం మనసును ప్రశాంతంగా ఉంచుకోని భగవధ్యానం చేస్తే అశాంతి దూరమవుతుంది అని హితబోధ చేశారు. ఆధ్యాత్మిక చింతన అనేది శ్రీరామరక్షగా ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో గ్రామాల్లోని చరిత్రకమైన ఆలయాలకు పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, గ్రామ ప్రముఖులు జినుగు నరసింహారెడ్డి, సోమిరెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ రైతు బంధు కన్వీనర్ గుడి మహబూబ్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి, గజవెల్లి రామశేఖర్, ఎల్లగౌడ్, గూగులోతు రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి కార్మికుల చేయూత



నవతెలంగాణ-హనుమకొండ

ఎస్‌డబ్ల్యూఎఫ్ వరంగల్ టు డిపో ప్రెసిడెంట్ దామెరగిద్ద వీరయ్య కుటుంబానికి తోటి ఆర్టీసీ కార్మికులు చేయిచేయి కలిపి కొంత ఆర్థిక సాయంచేశారు. కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆర్టీసీ-2 డిపో డ్రైవర్ వీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. అతని కుటుంబం ఆర్థికసమస్యలతో కొట్టుమి ట్టాడుతుందని గ్రహించిన తోటికార్మికులు చేయిచేయి కలిపి ఆదివారం అతని కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించారు. అకాల మరణం పొందిన వీరయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్, ఎస్‌డబ్ల్యూఎఫ్ మురళీ, పట్టణ కార్యదర్శి వీకేస్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్. రమణ, డిపో ప్రెసిడెంట్ కే.సుధాకర్, ప్రచార కార్యదర్శి యుగంధర్, జై ప్రభాకర్ , చరణ్ సింగ్ ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-వరంగల్

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడంవల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల కాశీబుగ్గలో దాదాపు 500మంది విద్యా ర్థులకు సైబర్‌నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, ఈవ్ టీజింగ్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్ లాంటి సోషల్ మీ డియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వివరాలను గో ప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. విద్యా ర్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, ఉపాధ్యాయు లతో పంచుకోవాలని అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్ల చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రు లకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అరుణ, షీటీమ్ కానిస్టేబుల్స్ వంశీ,మహిళ కానిస్టేబుల్ పూర్ణ పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వృద్ధుడు మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

అనారోగ్య సమస్యలను భరించలేక జీవితంపై విరక్తి చెంది మండల కేంద్రానికి చెందిన వేముల రాజయ్య (65) బ్లేడుతో గొంతు కోసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అనారోగ్య సమస్యలు ఎక్కు వ కావడంతో ఆ బాధ భరించలేక ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో బ్లేడుతో గొంతుకోసుకోగా చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు తెలుపగా అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు.

గుడిసెవాసుల స్థలాలు క్రమబద్ధీకరించాలి

సీపీఎం రంగశాయిపేట ఏరియా కమిటి కార్యదర్శి మాలోతుసాగర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములు జక్కలోద్ది, బెస్తంచెరువులో గుడిసెలు వేసుకొని నిరుపేద ప్రజలు గత 10 మాసాలుగా నివాసం ఉంటున్నారని వారికి జీవో 58 ప్రకారం క్రమబదీ కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) టీంతో కలసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి కి వినతి పత్రం అందజేశారు. అంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్ల అవుతుంది ప్రజలకు ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలి పోయాయన్నారు. రెండుపడక గదులఇల్లు కట్టిస్తాని చెప్పి ప్రజలను గాలికి వొదిలేసారని నగరంలో చాలా కుటుంబాలు ఇంటి అద్దెలు కట్టలేక ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇచ్చి పక్కాఇల్లు కట్టించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు వేసుకున్న గుడిసెలకు వసతులు కల్పించాలని కలెక్టర్ బి.గోపిని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యుష, గణేపాక ఓదెలు, సింగారపుదాసు, జ్యోతి, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జచందు, సందీప్,ఇస్సాంపెల్లి సతీష్, శాఖ కార్యదర్శులు కలకోట శ్యామ్, కోటేశ్వర్, శాగంటి ప్రభాకర్, అల్లాడి యాకయ్య, కలకోటి విజయ్ కుమార్, భూక్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఖానాపురం

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మనబడి ప్రణాళికలో భాగంగా చేసిన పనులను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని రూపొందించి పల్లెలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదవర్గాలకు విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లోనే మొట్ట మొదటిగా మనఊరు-మనబడి ప్రణాళికలోని పనులను నిర్ణయించిన సమయానుసారంగా అన్నివసతుల కల్పనతో, ఎక్కువ నిధులతో బుధరావుపేట గ్రామంలో పూర్తిచేసుకున్నామన్నారు. మొత్తం పాఠశాలకు కేటాయించిన నిధులు రూ.45 లక్షలతో పాఠశాలలకు అవసరమైన ప్రహరీగోడ, మంచినీటి సరఫరా, మరుగు దొడ్లు, విద్యుత్, వంట గదులు, విద్యార్థులకు భోజనం చేసిన తర్వాత చేతులు శుభ్రం చేసుకొవడానికి వాష్‌బేషన్లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. బుధరావుపేట గ్రామానికి ఎన్నో ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటరామ నరసయ్య గ్రామానికి సిసి రోడ్లు కావాలని, మహిళా సమైక్య ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరగా సానుకూలంగా స్పందించి మంజూరి ఇప్పిస్తామని అన్నారు.

కళ్యాణలక్ష్మీతో బాల్య వివాహాలు కనుమరుగు : జెడ్పీటీసీ



నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో ఆడపిల్లలు ఉన్న పేదింటి కుటుంబాలకు ఆర్థిక భరోసానివ్వడంతో పాటు అనతి కాలం నుంచి వస్తున్న బాల్య వివాహాలు కూడా పూర్తిస్థాయిలో కనుమరుగయ్యాయన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మైలారం,పెర్క వేడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కావద్దనే కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథాకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. మంత్రి ఎర్రబెల్లిద యాకర్‌రావు సహకారంతో అధికసంఖ్యలో ప్రభుత్వఫలాలు అందుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారం సర్పంచ్ తెతాకుల సుమతి యాదవరెడ్డి, పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు సత్తూరి నాగరాజు, యూత్ ప్రధాన కార్య దర్శి సంకినేని ఎల్లస్వామి, లబ్ధిదారులు, పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర కార్యాలయాలను నిర్మించాలని ఎంసీపీఐయూ ధర్నా



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయాలు తక్షణమే నిర్మించాలని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అన్నారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయాలను తక్షణమే నిర్మించి గత ఎన్నికల హామీలను అమలు చేయాలని ఖిలా వరంగల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా విభజించిన కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ జిల్లాకు జిల్లా కేంద్రాన్ని సైతం నిర్మించి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వరంగల్ జిల్లాలో బసచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరించారని జిల్లాలో ఏఒక్కరికి కొత్తగా ఇంటి స్థలాలు ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని పారిశ్రామిక అభివృద్ధికి టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభించిన ఇంతవరకు అతీగతీ లేదని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వంసైతం జిల్లాకు చేసింది ఏమీ లేదని ప్రచార ఆర్భాటంతో మతోన్మాద విభజనకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది పేదలు తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న వారికి నేటికీ జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా సమగ్ర అభివద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

ఈ సమా వేశంలో పార్టీ నగర నాయకులు ఐటెం నాగేష్, మాలి ప్రభాకర్ ,అప్పన్నపూరి నరసయ్య, గోరంట్ల శరత్ కుమార్, జటబోయిన నరసయ్య, రాయినేని ఐలయ్య, నలివేల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన ఆర్డీవో



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజావాణి దరఖాస్తులను పరకాల ఆర్‌డీవో రాములు స్వీకరించారు. ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల ఆర్‌డివో రాములు, ఏవో కిరణ్‌ప్రకాష్‌లు దరఖాస్తులను తీసుకొని, వీటిపై వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. అన్నిశాఖల నుంచి మొత్తం 103 ధరకాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీకార్పొరేషన్ ఈడి మాధవిలత, డీడబ్ల్యూవో సబిత, జీయం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, డీ ఎమ్, హెచ్ వో సాంబశివరావు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల గోడు పట్టించుకోని ప్రభుత్వాలు



నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామాలకు ప్రజా ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు ఏడాదిగా గ్రామ పంచాయితీలకు రాకపోవడంతో మాగోడు పట్టించుకునే వారెవరని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్పంచుల గోడు పట్టించుకోని ప్రభుత్వాలు నిధులను మంజూరు చేయాలని, ఇక ముందు ప్రతీనెల గ్రామాలకు ప్రజా ప్రాతిపదికన అందించే నిధులు సక్రమంగా అందించాలని మండల సర్పంచుల ఫోరంఅధ్యక్షుడు నానేబోయిన రాజారం అన్నారు. మండలంలోని 29 జీపీల్లో 11 నెలలుగా గ్రామ పంచాయితీలకు నిధులు నిలిచిపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక అప్పులు తీసుకొచ్చి కట్టినప్పటికీ బిల్లులు రాకుండా ఉండడంతో వడ్డీలు పెరిగిపోయి కట్టలేని పరిస్థితులలో ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ మంత్రిని, ఎమ్మెల్యేను గ్రామ పంచాయతీల నిధులు విడుదల చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం కార్యదర్శి గోనే శ్రీదేవి, సర్పంచులు మామిండ్ల మోహన్ రెడ్డి, మల్లాడి కవిత విజయేందర్ రెడ్డి, చింతపట్ల సురేష్, జాటోత్ పద్మ తిరుపతి, ఊరటి అమరేందర్ తదితర సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆగ్రహం



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను పరిష్కారం కావడం లేదని పలువురు వినతి దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బల్దియాలోని పలు విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 60 ఫిర్యాదులు రాగా ఇంజనీరింగ్ విభాగం 13, టౌన్ ప్లానింగ్ విభాగం 34, పన్నుల విభాగం 03, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం.06, నీటి సరఫరా విభాగం 03, హార్టికల్చర్ విభాగం 01వినతులను స్వీకరించారు. 100 ఫీట్లరోడ్డు శ్రీనివాసకాలనీ ఏనుమాముల అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక అభివృద్ధి కమిటీ వినతిపత్రం అందజేసింది. 3వ డివిజన్ పైడిపల్లి మధ్యగూడెం రోడ్లు డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,హన్మకొండ పోచమ్మ కుంటలోని సగర కాలనీలో గత రెండేళ్లుగా తాగునీరురాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కడిపికొండ దళితుల స్మశాన వాటికలో లైట్లు,నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కే.రావు,ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్‌రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సెక్రటరీ విజయలక్ష్మి ,బయలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ జోనా, ఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ







మంత్రి కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-జనగామ డెస్క్



వేలేరు మండలం శోడిషేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు కె.తారకరామారావుకి రాష్ట్ర యువ నేత జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేశామని ఆ పార్టీ స్థానిక నేతలు అన్నారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు నాయకులు వెళ్లి రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర సందేశ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ బత్తిని శ్రీశైలం, కోడం శ్రీనివాస్, కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోటె శ్రీనివాస్, కట్ట కృష్ణ, ఎం.డి.మాజీద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి పట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన గోడిశాల రవి గౌడ్ ఇటీవలే మరణించారు. సోమవారం వారి కుటుంబాన్ని ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య పరామర్శించారు.వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100కేజీల బియ్యాన్ని అందించారు. వీరితో పాటు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ వార్డు సభ్యులు గుగ్గిళ్ల యాక లక్ష్మి అబ్బ సాయిలు జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగు రాజు, ఆకుల సత్తయ్య, మైల్ల ఉప్పలయ్య, బండి సోమయ్య, గొల్ల కొమురయ్య, గుగ్గిల్ల అబ్బాయిలు, వడ్లకొండ సత్తయ్య, భాస్కర్, సతిష్, అబ్బులు, హరీష్, సోమయ్య, సత్తయ్య, సోమన్న, శ్రీను, గ్రామ పెద్దలు బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే కు వినతి

నవతెలంగాణ-గార్ల

ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులలో అన్ని పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయని మద్దివంచ గ్రామ పంచాయతీకి మాత్రం నిధులు మంజూరు చేయలేదని తక్షణమే సిసి రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు కోరారు. మద్దివంచ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ఊర చెరువుకు ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేయాలని సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్దానిక శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియాకు వినతి పత్రం అందించారు.సియం కేసీఆర్ గ్రామ పంచాయతీలనుఅభివృద్ధి చేసేందుకు తండాలను నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారని వాటిలో మద్దివంచ గ్రామ పంచాయతీ నూతనంగా ఏర్పడిన ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని చెప్పారు. మండలంలో 20 పంచాయతీలకు గాను 19 పంచాయతీలకు ఎన్ఆర్ ఈజిఎస్ క్రింద సిసి రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేశారు. కానీ ఇప్పటికీ రెండు సార్లు మద్దివంచ పంచాయతీకి నిధులు మంజూరు చేయ లేదని ఇకనైనా వివక్షత మాని నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.మద్దివంచ పరిసర ప్రాంతాలలో కొంత మంది పేద రైతులు వేసంగి వరి పంటలతో పాటు, మిర్చి, పత్తి పంటలు వేశారని సాగునీరు సరిపడాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేసవికాలంలో కావడంతో పశువులు త్రాగడానికి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్దానిక ఊర చెరువు కు ఎస్ ఆర్ ఎస్పీ నీటిని విడుదల చేయడానికి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వార్డు సభ్యులు గౌని మల్లేశం, పీసా అధ్యక్షుడు ధారావత్ భావ్ సింగ్ తదితరులు ఉన్నారు.

టీడీపీ అభివృద్ధే మా లక్ష్యం

టీడీపీ మండల కన్వీనర్ గట్టి సుధాకర్

నవతెలంగాణ-కొత్తగూడ

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ కొత్తగూడ ఏజెన్సీ మండలంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని టిడిపి మండల కన్వీనర్ గట్టి సుధాకర్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల కోసం ప్రగతి కోసం ఇంటింటికి తెలుగు దేశం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చాయన్నారు. 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జాడ లేకుండా పోయాయని ఆరోపించారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియామకాలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్న ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు.ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రానున్న రోజుల్లో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని దిమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ నాయకులు జరుపుల నాజ, అజ్మీరా కుమార్,తాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మెను జయప్రదం చేయండి

యూనియన్ జిల్లా కార్యదర్శి సరోజ పిలుపులి

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీలలో జరుగు సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సరోజ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం కు జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. దీనిలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత సరోజ, సిఐటియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఆకుల రాజు,కుంట ఉపేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా చట్టం వల్ల క్రమంగా అంగన్వాడి సెంటర్లను ఎత్తివేయాలని ఆలోచన, ఐసిడిఎస్ ను నిర్వీర్యపరచాలని చేస్తున్నదని,అందులో భాగంగానే కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు తగ్గించిందని అన్నారు. కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు పట్టణాల్లో గ్రామాల్లో విస్తృత సేవలు అందిస్తున్న అంగన్వాడి వ్యవస్థను పటిష్ఠ పరచాలని, ప్రభుత్వంలోనే కొనసాగించాలని కోరారు.పని ఒత్తిడి తగ్గించాలని.సంబంధం లేని పనులు అంగన్వాడీలకు చెప్పరాదని. అంగన్వాడీ వ్యవస్థను పటిష్ఠ పరిచే చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతమ్మ, స్నేహ బిందు, విజయలక్ష్మి, సులోచన, సునీత, శారద పాల్గొన్నారు. మార్చి ఒకటో తేదీ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నాలు, 2,3వ తేదీలలో జిల్లా కేంద్రంలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.


రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామంలో ముదిరాజ్ కుటుంబానికి చెందిన కాగు రాములు అనే వ్యక్తికి రెండు కిడ్నీలు పని చేయకపోవడంతో వైద్యం చేయించడానికి ఆర్థిక స్తోమత అడ్డురావడంతో ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కొంత మంది ముదిరాజ్ యువకులు వారి కుటుంబానికి ఖర్చుల నిమిత్తం రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజువారి కూలీ పనులు చేస్తేనే తప్ప వారి కుటుంబాన్ని పోషించడం చాలా కష్టంగా మారిందని, ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఈ నెంబర్ కు 9603088517 సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటుక వెంకటేష్, పాక మురళి, గుంటుక నగేష్, గుంటుక రమేష్, కొత్తూరు వెంకటేష్, మాచర్ల అనిల్, కొత్తూరు సందీప్, పాక సతీష్, గుంటుక సురేష్, శ్రీరామ్ నరేష్, గుంటుక వీరేష్, గూబ అశోక్, కొత్తూరు బ్రహ్మయ్య, కొత్తూరు వేణు, పులుగుజ్జ రవి, కొత్తూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టరీత్యా శిక్షించాలి : మహిళా కాంగ్రెస్ డిమాండ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రీతి మరణానికి కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్, అనస్తీషియా డిపార్ట్‌మెంట్ హెడ్‌లను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మహిళా నేతలు డిమాండ్ చేశారు. మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చౌరస్తాలో విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, నాయకులు నూనావత్ రాధ, నీలం పద్మ తదితరులు మాట్లాడుతూ చదువు కోసం వెళ్ళిన ప్రీతి శవంగా ఇంటికి రావడం బాధాకరమన్నారు. విద్య నేర్పాల్సిన విద్యాలయాల్లో ర్యాగింగ్ భూత్యం తిష్టవేసిందని, సైఫ్ అనే సీనియర్ విద్యార్థితో ఇబ్బందులున్నాయని ప్రీతి చెప్పినప్పుడే ఉన్నతాధికారులు సరైన రీతిలో స్పందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని పేర్కొన్నారు. విద్యాలయాల్లో ర్యాగింగ్‌ను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ జనగామ మండల అధ్యక్షురాలుకాముని జయ, పలువురు మహిళలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు గిర్ని తండాకు వెళ్ళి ప్రీతి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో..

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి మాట్లాడుతూ గిరిజన అమ్మాయిని వేధించిన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణీ ధరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో జిల్లాలోని వివిధ గ్రామాల నుండి ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు చేసుకున్న ఆర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, వారి పరిధిలో లేకుంటే అర్జీదారులకు సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన మొత్తం 67 విజ్ఞప్తుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చి నట్లు తెలిపారు. వాటిని సాధ్యమైనంత వరకు పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణిని నిర్వహించి అర్హులైన వారి కి ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్‌డిఓ పిడి రాంరెడ్డి, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ.వేణుమాధవ్, డిపిఓ వసంత, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ రజిత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సహకారశాఖ అధికారి కిరణ్‌కుమార్, పంచాయతీ రాజ్ ఈ.ఈ.చంద్రశేఖర్, హౌసింగ్ ఈ.ఈ.దామోదర్‌రావు, ఉద్యాన వన శాఖ అధికారి లత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఇదిలా ఉండగా...

ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపట్ల జిల్లా అధికారుల్లో చిత్తశుద్ధి తగ్గిపోయిందేమోనని ధరఖాస్తులు చేసుకునేందుకు వచ్చిన ప్రజలు చర్చించు కోవడం కనిపించింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావల్సిన గ్రీవెన్స్ సెల్ లో తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు క్యూ కట్టినా వాటిని స్వీకరించే అధి కారులు సమయ పాలన పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అర్జీదారులు, జిల్లా ఇతర అధికారులు సమయానికి వచ్చినా ధరఖాస్తులను స్వీరించే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఇరువురు కూడా ఆలస్యంగా రావడంతో అక్కడ గుమికూడిన ప్రజలను అదుపు చేసేందుకు జన గామ పోలీసులు, రెవెన్యూ శాఖ కింది స్థాయి సిబ్బంది నానా తంటాలు పడ్డారు. వికలాంగుల ధృవీకరణ పత్రాల కోసం వచ్చిన వారికోసం ప్రత్యేకంగా డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయంతో గొడవ సద్దుమణిగింది.

పాదయాత్ర ముగింపు సభకు తరలిరండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12 నుండి 28 వరకు పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర కొనసాగుతుంది. పాదయాత్ర ముగింపు సభ ఈనెల 28న ఇందిరాపార్క్ హైదరాబాద్‌లో ఉంటుందని ఈ సభకు గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ తరలిరావాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి యాతం సమ్మయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతోందని సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. జిల్లా మంత్రి దయాకర్ రావు నియోజవర్గం పాలకుర్తి నుండి పాదయాత్ర చేపట్టిన పంచాయతీ సిబ్బందిని తన అధికార కార్యక్రమాల కోసం పారిశుధ్యం పనులు చేయించుకోవడం తప్ప వారి బాగోగులు పట్టించుకునే తీరిక మంత్రికి లేకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణలో గ్రామపంచాయతీ కార్మికులను మల్టీ పర్పస్ వర్కర్ విధానం పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని 26 వేల వేతనం ఇవ్వాలని కారోబారు బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన



కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లతో పాదయాత్ర నడుస్తుంది అన్నారు.పాదయాత్ర బృందం సభ్యులకు కాళ్ళకు బొబ్బలు వచ్చి రక్తం కారుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని వారి సమస్యల పరిష్కారం కోసం జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28వ తేదీన పాద యాత్ర ముగింపు సభ హైదరాబాదులో వేలాది మందితో జరుగుతుందని ఈ సభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ప్రజల ముందు ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు. ప్రభుత్వం స్పందించేలా పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యాతం సమ్మయ్య సిఐటియు మండల నాయకులు నల్ల తీగల శ్రీనివాస్ సిద్ధం సోమయ్య కుల్ల రామచంద్రం కుమార్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

50ఆకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఏజెన్సీ ప్రాంతంలో ఎండాకాలం పంటలా ప్రజలకు అందుబాటులో ఉంటున్న తునికేకు సేకరణలో ఎదురయ్యే ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించి 50 ఆకుల తునిగాకు కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, అటవీ శాఖ కార్యాలయాలలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న ఆదివాసి గిరిజన, ఇతర పేదలకు పెట్టుబడి లేని ఆదాయ వనరైన సేకరణ చాలా కష్టమవుతుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆకు సేకరించిన రాయాలిటీని ప్రభుత్వం విడుదల చేసి సంబంధిత ప్రజలకు పంపిణీ చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఆకు సేకరణలో భాగంగా మృతి చెందితే 10 లక్షల ఎక్స్ గ్రేషియా, గాయపడ్డ వారికి 50,000 వైద్య ఖర్చులు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ల్యాదల్ల రాజు, పాపయ్య, కల్తీ ఎర్రక్క, కంగాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు పట్టాలు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట వ్యాకాస ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-జనగామ

జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలిఅని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకటరాజం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలోప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులు తమకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట కలెక్టరేట్ వద్ద ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాజం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే విడుదల చేసిన జీవో నెంబర్ 58నీ అమలు చేస్తూ, 120 గజాల ఇంటి స్థలాన్ని పేద ప్రజలకు రెగ్యులరైజ్ చేయాలన్నారు.జీవో నెంబర్ 59 ని అమలు చేస్తూ వారికి రెగ్యులరైజ్ చేయడం కోసం నిబంధనలు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల పక్షపాతంగా వ్యవహరించడం దారుణమైన విషయం అన్నారు. జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నెల్లుట్లలోని ప్రభుత్వ భూమిలో సుమారు 2000 మంది, చిలుపూరు మండలం రాజవరం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో 150 మంది పేదలు గత కొంతకాలంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వీరిని జీవో నెంబర్ 58కి అర్హులను చేస్తూ 120 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ పట్టాలు ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంటి స్థలం పట్టా తో పాటు ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మరియు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు సాయంగా అందించాలని కోరారు. ప్రభుత్వ భూములను ధనవంతుల ఆక్రమించుకుంటే ఒక రకంగా పేదలు ఆక్రమించుకుంటే మరొక రకంగా వ్యవహరించకుండా ఉండాలంటే కచ్చితంగా జీవో నెంబర్ 58ని అమలు చేయాల్సిందేనని అన్నారు. లేని పక్షంలో పేదలని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, నాయకులు వెన్నపూస కుమార్, పోత్కనురి ఉపేందర్, గంగాపురం మహేందర్, దుర్గా ప్రసాద్, పొలాస కిష్టయ్య,శంకరయ్య, పుల్ల రాజేశ్వరి, మునుగొండ రేణుక, గడ్డం రేణుక, సరిత, ఎడ్ల ప్రశాంత్, విష్ణు,రామ్ నాగేష్ మబ్బు వెంకటేష్, మల్లేశం, కుంభం రాజు, కాకర్ల పద్మ, కాకర్ల బాబు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

చుక్కమ్మకు జోహార్లు



నవతెలంగాణ-బయ్యారం

నాలుగు దశాబ్దాల నాడు మండలంఉ పెత్తాళ్ళగడ్డలో భూస్వామి మందనపు రామయ్య గుండాల చేతిలో హత్యకు గురైన కొడుపుగంటి యాకయ్య మాతృమూర్తి చుక్కమ్మ(78)అస్తమించారు.సోమవారం ఆమె మృతదేహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అమరుడు దొరన్న నాయకత్వంలో భూస్వామి మెడలు వంచి తప్పు ఒప్పించి అతడి నుండి యాకయ్య తల్లి దండ్రులకు ఎకరం భూమిని ఇప్పించటం జరిగిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పేర్కొన్నారు. చివరి దశలో వారి జీవనానికి తోడ్పడటానికి యిప్పించిన భూమి వారికి దక్కకుండా పోవటం ఒక విషాదమని అన్నారు. దొరన్న స్వగ్రామానికి చెందిన చుక్కమ్మ దంపతులు తుదిశ్వాస వరకు ఎర్రజెండాతోనే ప్రయాణం చేశారని, భర్త మరణాంతరం కొడుకు త్యాగాన్ని సగర్వంగా చాటి చెపుతూ చివరి దాకా ఉద్యమ బాటను వీడని చుక్కమ్మకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వినమ్రంగానివాళులర్పిస్తున్నదని పేర్కొన్నారు.జోహార్లు అర్పించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలోని అమరుడు కొడుపుగంటి యాకన్న మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. చుక్కమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతదేహం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అరుణ పతాకాన్ని కప్పి విప్లవ నివాళులర్పించి వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర మురళి, బొల్లం సోమక్క, తుడుము వీరభద్రం, దొడ్డి తిరుమలేష్, కొండ సాయమ్మ, వల్లాల బిక్షం, మునగాల సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : సుధాకర్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే ఎలక్షన్లలో అధికారం చేపట్టే దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కోటి లింగాల జాతర సందర్భంగా ఫామ్ హౌస్‌లో కార్యకర్తలకు హితబోధ చేశ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ఆదిశగా ప్రయత్నించాలని, కోటి లింగాల జాతరలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం తనపెళ్లి రోజు సందర్భంగా కార్యకర్తలు అభిమానులు టీపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు చెవిటి సధాకర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, వీరన్న, నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, తొరూర్ కౌన్సిలర్ రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, తూణం శ్రావణ్, బిక్షం గౌడ్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, రాయి పెళ్ రాజు. బెజ్జాల ప్రసాద్, ప్రవీణ్ యాదవ్, తూర్పాటి రాంబాబు, వీరమనేని రాజు, తదితరులు పాల్గొన్నారు.

మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-జనగామ

దేశంలోని పౌరుల మధ్య అసమానతలు సృష్టిస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రతిఘటించడం కోసం ప్రజలను చైతన్యవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు అకాడమీ అధ్యక్షులు ప్రొఫెసర్ చింతకింది ఖాసిం అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా లిమనువాదము-రాజ్యాంగం అనే అంశం పైన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షతన జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మనువా దాన్ని అమలు చేయాలని కుట్రలు తీవ్రతరం చేస్తుందన్నారు. దేశ ఆర్థిక రంగాన్ని ప్రధాని గుప్పిట్లో పెట్టుకుని తన జేబు సంస్థలైన అధానీ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలు తాకట్టు పెట్టాడని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా దళితులు ఆదివాసీలు బహుజనుల మీద దాడులు జరుగుతున్న అసమానతలు పెరుగుతున్న పాలకులు పట్టిం చుకోవట్లేదన్నారు. నేడు అధికారంలో ఉన్న పాలకులు బిజెపి మళ్లీ అధి కారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తొలగించి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తాడన్నారు. బిజెపి అనుసరిస్తున్న ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ఓడించాలంటే మార్క్సిజం సిద్ధాంతం పునాదులతోటే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆనాడు ఏర్పడ్డ ఆంధ్ర మహాసభతో పోరాటం చేసిన మహనీయుల భావజాలంతో నేటికీ దేశం కోసం, దేశంలో ఉన్న ప్రజల హక్కుల కోసం అనేకమంది పోరాటాలు కొనసా గిస్తున్నారని పేర్కొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టీ స్కైలాబ్ బాబులు మాట్లాడుతూ మూఢత్వ సిద్ధాంతాన్ని పెంచి పోషించే విధంగా పరిపాలన చేస్తున్న బిజెపి విధానాలను పోరాటాల ద్వారా ప్రతిఘ టించా లన్నారు. ఈ సెమినార్లో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత కెవిపిఎస్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బోడ సామెల్,పాలడుగు నాగార్జున, అతిమల మాణిక్యం, ఆరూరి కుమార్, నందిపాటి మనోహర్, సురేష్ కుమార్, కోట గోపి, మంద సంపత్, దినకర్, రాధాకృష్ణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని ప్రీతిది హత్యే : జంగా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మెడికల్ పి.జి.విద్యార్థిని డాక్టర్ ప్రీతిది నూరు శాతం హత్యేనని, నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. గిరిజన బిడ్డ ర్యాగింగ్ భూతానికి బలైందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కడుపు కోతను ఎవరు తీర్చలేరని, ప్రతీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గిర్ని తండాకు వెళ్ళి ప్రీతి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించినట్లు తెలిపారు.

గుడిసె వాసులకు పట్టాలివ్వాలి : సీపీఎం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జి.ఓ. 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుదలకు జిఒను అమలు చేస్తూ 120 గజాల స్థలానికి సంబంధించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యం7లో జరిగిన ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం సోమవారం మాట్లాడుతూ పేదులు నిలువ నీడ లేక, సొంతంగా గజం స్థలం లేక, కొనుక్కునే స్తోమత లేకపోవడం వల్ల ప్రభుత్వ భూములను రక్షించుకోలనే ఉద్దేశంతో ఉన్నంతలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్లలోని ప్రభుత్వ భూమిలో 2 వేల మంది నిరుపేదలు, చిలుపైరు మండలం రాజవరం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో 150 మంది పేదలు కొంత కాలంగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరికి జి.ఒ.58 ప్రకారం అర్హులుగా నిర్ణయిస్తూ 120 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు సాయంగా అందించాలన్నారు. ప్రభుత్వ భూములను ధనవంతులు ఆక్రమించుకుంటే ఒక రకంగా, పేదలు ఆక్రమించుకుంటే మరో రకంగా వ్యవహరించుకుండా ఉండాలంలే జిఒ58 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, నాయకులు మబ్బు వెంకటేష్, మల్లేశం. కుంభం రాజు, కాకర్ల పద్మ కాకర్ల బాబు, దుర్గా ప్రసాద్, పొలాన కిష్టయ్య, గడ్డం రేణుక, సరిత, ఎడ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

కంటివెలుగు విజయవంతం చేయండి

నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బీ రెడ్డీ. జార్జ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మరియాపురం గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహించిన రెండవ కంటి వెలుగు కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రవితేజ, అజయ్ కుమార్. సూపర్వైజర్ శీను, అక్రమ్, ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్స్ స్వప్న, కల్పన, కనక లక్ష్మీ, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పిటిసిలు అంజయ్య, శ్రీనివాస్

తొర్రూర్ రూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గుండాల మురళీధర్,సర్పంచ్ శీలం లింగన్న గౌడ్,క్యాంపు ఆఫీసర్ డాక్టర్ నీరోజా, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్,ఉప సర్పంచ్ ధరావతు రవి,మాజీ సర్పంచ్‌లు బొంపల్లి లక్ష్మణరావు, శీలం, వీరారెడ్డి,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవస్థానానికి ఇంటిస్థలం దానం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానానికి, గ్రామస్థులు సౌమిత్రి వెంకటనర్సింహచారి, తనకు ఉండబడిన పెంకుటిల్లుతో పాటు, ఇంటి స్థలాన్ని దేవస్థానానికి దానంగా ఇస్తున్నట్లు సోమవారం వైస్ ఎంపిపి, సర్పంచ్ దంపతులు చల్లా ఉమాదేవి, సుధీర్ రెడ్డిలకు, గ్రామస్థుల సమక్షంలో గ్రామ పంచాయితీ పరిధికి వ్రాసి ఇస్తున్నట్లుగా అంగీకార పత్రం అందజేశారు. కాగా గ్రామస్థులంతా అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనంతోనే ఈ దుర్ఘటనలు

టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్




ప్రభుత్వ చేతకాని తనంతోనే, కళాశాలలో చదివే అమ్మాయిలు అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంఛార్జి సింగపురం ఇందిర ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గిరిజన అమ్మాయి, మెడికల్ విద్యార్థి డా. ప్రీతి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రోజురోజుకూ అమ్మాయిల పైన దాడులు, ర్యాగింగ్లు వంటి పెరిగిపోతున్నాయని రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. నర్సంపేటలో ఇటీవల కాలంలో కళాశాల విద్యార్థి రక్షిత ఉరివేసుకుని చనిపోయిన ఘటన మరువకముందే ఈలాంటి పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం స్పందించి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారకులైన వారిని శిక్షించి, కుటుంబాన్ని ఆదుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ తరపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఫర్టిలైజర్స్ తోనే రోగాలు

నవతెలంగాణ-కొత్తగూడ

ఫర్టిలైజర్స్ ఎక్కువ వాడకం వల్లనే అనేక రోగాలు వస్తున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని సాదిరెడ్డిపల్లి రైతు వేదికలో నేషనల్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు ఉచిత దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి రోజు రైతు వేదికకు వస్తూ ఉండాలని అన్నారు.పంటలకు జింక్, జిప్సం, సూపర్ లాంటివి వాడాలన్నారు. ఏఓ, ఏఈఓల సలహాలు తీసుకోవాలని సూచించారు. సంవత్సరానికి ఒకసారి పంటలు మార్పిడి చేయాలన్నారు. ఎరువులు పురుగుమందులు ఎక్కువ వాడకం ఎక్కువ వాడకం వల్ల చిన్న వయసులోనే ముసలోళ్లగా మారుతున్నారన్నారు.ప్రతిరైతు ఫర్టిలైజర్ వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీ నారాయణ,ఏఓ జక్కుల ఉదయ్, ఏఈఓ అరవింద్, సర్పంచ్ పులుసం సరోజన పాపయ్య, ఉప సర్పంచ్ వెంకన్న, నేషనల్ ఫర్టిలైజర్స్ ఏరియా ఇన్చార్జ్ సురేష్ కాంచ, లోకేష్, పబ్బా శ్రీనివాస్ పాల్గొన్నారు.







కాంగ్రెస్, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-వేలేరు



కేటీఆర్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులను వేలేరు పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్నవారిలో కాంగ్రెస్ నాయకులు వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, బీజేపీ మండల అధ్యక్షులు కాట్రేవుల రాజుయాదవ్ తదితర కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగ కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడు తూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్పా, ప్రశ్నించే గొంతుకను నొక్కడం రాష్ట్రప్రభుత్వ నిరంకుశవైఖరికి నిదర్శనమని అన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

నవతెలంగాణ-సంగెం

గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పూలుగు సాగర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లిలో రూ.45 లక్షల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణ భాస్కర్‌రెడ్డి, సొసైటీ కమిటీ చైర్మన్ కట్ల పోశాలు, వార్డుసభ్యులు వీరస్వామి, రాజు, మాధవి, నాయకులు చింతరెడ్డి పెద్దబుచ్చిరెడ్డి, మిల్కురి సంపత్ రెడ్డి, సొల్లేటి లక్ష్మారెడ్డి,పార్టీ అధ్యక్షులు మందాటి రాజు, యువ నాయకులు భరత్ రెడ్డి, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సహకార ఎండీని కలిసిన రాజేష్‌ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ హైదరాబాద్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ అరుణను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్రకార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర హనుమకొండ జిల్లా సహకార అధికారి నాగేశ్వర్ రావు, కాకతీయ సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ యాకుబ్‌నాయక్‌తో కలిసి సంఘం డైరీ, పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

పిట్ట సరస్వతికి ధర్మయోధ అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ట సరస్వతి ధర్మయోధ అవార్డు అందుకున్నారు. భారత్ నేషనలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు సరస్వతికి అవార్డు అందజేసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా హైందవ చైతన్య దీపిక, భారతీయ సంస్కృతి ప్రచార సారథి రాధా మనోహర్ దాస్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారిని గుర్తించి అవార్డు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వక్త నిర్మలానంద యోగ భారతి, ధర్మపురి క్షేత్ర నిర్మాత సత్యవాణి, ప్రముఖ ప్రవచన కర్త అనంతలక్ష్మి, సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ల మల్యాద్రి, హైకోర్టు న్యాయవాదులు కరుణాసాగర్, సుంకర మౌనిక, నేషనలిస్ట్ హబ్ ఛానల్ ఫౌండర్ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ పోటీలలో తేజస్వికి సిల్వర్ మోడల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి మ్యాజిక్ పోటీలలో వరంగల్ నగరానికి చెందిన చిన్నారి పుట్ట తేజస్వి అత్యంత ప్రతిభ కనబరిచి జూనియర్ విభాగంలో సిల్వర్ మోడల్ సాధించారు. ఈసందర్భంగా సీనియర్ మెజీషియన్ బోస్ తదితరులు తేజస్వికి సిల్వర్ మోడల్ అందించి ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ ప్రాంతానికి చెందిన పుట్ట జానకి - రాజేందర్ ల కూతురైన తేజస్వి ప్రస్తుతం నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదువుతూ మాకుల రజిత వద్ద మ్యాజిక్ నేర్చుకుంటుంది. కార్యక్రమంలో మార్త రవి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, రాజశేఖర్, వర్ధన్, కవిత, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో నట్టల మందు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉచిత గొర్రెలు,మేకల్లో నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 55వ డివిజన్‌లోని భీమారం గ్రామంలో 3320 గొర్రెలు, మేకలకు నట్టల మందులు తాగించడం జరిగిందని పశువైద్య అధికారి డాక్టర్ క్రాంతికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు గొర్లకు నట్టాలామందు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టు గుట్ట దేవస్థానం చైర్మన్ చింతల లక్ష్మణ్, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు, కన్వీనర్ చింతల రమేష్,55వ డివిజన్ ఉపాధ్యక్షులు రాయకంటి సుధాకర్,బి ఆర్ ఎస్ భీమారం ఉపాధ్యక్షులు, కొడారిరాజు,గ్రామ జనరల్ సెక్రటరీ నాతి సమ్మయ్య, జక్కుల పర్శరాములు,జక్కుల శాంతన్, జక్కుల రాజు, సిబ్బంది బింగి సురేష్ , నబి రాహుల్, సాదిక్ గొర్ల కాపారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఉపసర్పంచ్ చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన సింగారపు సురేష్, దైనంపల్లి ఓదమ్మ అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక్కొక్క కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. ఆయనవెంట నాయకులు మారపల్లి మోహన్, దైనంపల్లి కరణ్ బాబు, పాపయ్య రాజయ్య, బత్తుల కార్తీక్, గాజే రాజేందర్, వడ్డేపల్లి మహేందర్ పాల్గొన్నారు.

శాయంపేట జెడ్పీఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్విజ్, పోస్టర్ తయారీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోస్టర్ తయారీ విభాగాలలో పోటీలను ఈనెల 24న నిర్వహించారు. శాయంపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు విగ్నేష్, సంజయ్, వంశీ పాల్గొని మూడో స్థానంలో నిలిచారు. వీరిని సోమవారం కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో ప్రొఫెసర్లు వీరికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరిని హెచ్ఎం వనం వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు సత్యప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి.సోమారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకుడు బూర శ్యామ్ సోమవారం చింత నెక్కొండ శివారు బోటికాడి తండా సమీపంలో రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో లో శ్యామ్ ను పలువులురు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పంతులు నాయక్, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమారస్వామి, నాయకులు మంతుర్తి కుమారస్వామి, జంగిలి యాకయ్య, బాల్య వెంకటరాజు, వెంకన్న, బండి సాయిలు, జిల్లా కనకయ్య పరామర్శించిన వారిలో ఉన్నారు.

వేధింపులు తాళలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-మట్టెవాడ



తనకు తెలిసిన పరిచయస్తుల వేధింపులు తాళలేక బంధువుల ఇంట్లో ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్యా చేసుకున్న బీటెక్ విద్యార్థిని మృతదేహానికి పోస్టుమార్టం సోమవారం ముగిసింది. నర్సంపేట లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బీటెక్ చదువుతున్న రక్షిత (22) అనే విద్యార్థి స్వస్థలం భూపాలపల్లి కాగా అదే ప్రాంతానికి చెందిన రాహుల్ అనే యువకుడితో పరిచయం ఉంది. అదే ప్రాంతానికి చెందిన యశ్వంత్ అనే అబ్బాయితో కూడా పరిచయం ఉంది ఈ క్రమంలో ఈఇద్దరు యువకులు రక్షిత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని మానసికంగా వేధించడంతో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తనబాబాయ్ ఇంటికి వచ్చి బాత్రూంలో చున్నీతో ఉరి వేసుకుని బలన్మరననికి పా ల్పడింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్ప గించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నమని ఈ కేసువిషయంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు మట్టె వాడ ఇన్చార్జి సిఐ మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.

కవయిత్రిలు బైరి ఇందిర, శోభారాణికి నివాళి

నవతెలంగాణ-నర్సంపేట

ఇటీవల మృతి చెందిన కవయిత్రిలు బైరి ఇందిర, శోభారాణిలకు లీడ్ లైబ్రరీ అండ్ లిటరరీ సెంటర్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కవి, లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ కందాల శోభారాణి నిరుపేద కుటుంబంలోని వచ్చి పీహెచ్‌డీ పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకురాలిగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థితిలోకి తీసుకొచ్చారన్నారు. మానవ హక్కుల కార్యకర్తగా, వ్యాసకర్తగా, కవియిత్రిగా మన్నలను అందుకున్నారని కొనియాడారు. గజల్ ప్రక్రియలో విశేషమైన ప్రతిభను కనపర్చిన కవియిత్రి బైరి ఇందిర క్యాన్సర్‌తో మరణించడం విషాధకరమన్నారు. కవులు కేతి రెడ్డి యాకూబ్ రెడ్డి, శిల్పా, జగదీష్ కవియిత్రిలు ఇందిర,శోభారాణిల సాహిత్య ప్రయాణాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో లీడ్ గ్రంథాలయాల నిర్వాహకురాలు శోభా రవికుమార్, ఉపాధ్యాయులు రఘుపతి, నర్సింహస్వామి, భవాని, చంద్, అశోక్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగెం (గీసుగొండ)

గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సంబందించిన గోడ పత్రికను పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మరెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మార్చి 3వ తేదీన జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆలయ కమిటీ , అర్చకులు శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలోసఫలమవ్వాలని కమిటీ సభ్యులకు సూచించారు. గత జాతరలో జరిగిన భక్తులకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మొన్న జరిగిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవాల్లో ఆలయ అభివద్ధికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పిన ప్రతిపాదన లు సిద్ధ చేసివ్వాలని ఆదేశించారు.నేటి నుండి జాతర ముగిసే వరకు విద్యుత్,నీటి సరఫరా, అగ్నిమాపక, పోలీస్‌శాఖల అధికారులు అందుబాటులో ఉంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో కూడా డైరెక్టర్ వీరగొని రాజు కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం,నాయకులు వీరాటి రవీందర్ రెడ్డి,దేవస్థానం కమిటీ సభ్యులు, పూజారులు, సంబంధిత అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్క పెంచే బాధ్యత తీసుకోవాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-కమలాపూర్



ప్రతి విద్యార్థి ఒక్క మొక్కను దత్తత తీసుకొని పెంచే విధంగా బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో పల్లవి అన్నారు. సోమవారం మండలంలోని ఎంజెపి బాలికల హాస్టల్లో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంజెపి బాలికల పాఠశాల చదువుతున్న బాలికల అందరూ ఆ పాఠశాలలో నాటిన మొక్కలను దత్తత తీసుకొని పెంచేవిధంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఈ నెల 22వ ఎంపీడీవో పల్లవి ఎంజెపి బాలికల పాఠశాలను సందర్శించిన సమయంలో పాఠశాలలో చదువుతున్న బాలికలు అందరు కూడా ప్రతి ఒక్కరూ మీ పాఠశాలలో పెంచబడుతున్నటువంటి మొక్కలను దత్తత తీసుకొని సంరక్షించుకోవాలని కోరారు. ప్రతివిద్యార్థిని దత్తత తీసుకున్న ప్రతి మొక్కను మీ సోదరుడుగా భావించి రాఖీ కట్టాలని, అదేవిధంగా ప్రతి మొక్కకు మీపేరు ఉండే విధంగా గుర్తింపు కార్డు ఏర్పాటు చేసుకోవాలని, దీనికి గాను పర్యావరణ పరిరక్షణ దినోత్సవం రోజున సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. పాఠశాలలోని ప్రతిఒక్క విద్యార్థిని ఒక మొక్కను దత్తతతీసుకొని గుర్తింపు కార్డు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దత్తత తీసుకున్న ప్రతీఒక్క విద్యార్థిని ఎంపీడీవో పల్లవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి బాలికల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మెడిసిన్, ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోనిసిద్ధార్థగురుకుల హై స్కూల్లో చదివిన విద్యార్థులు మెడిసిన్, ఐఐటీలో సీ ట్లు సాధించడంపట్ల హర్షంవ్యక్తంచేస్తూ సోమ వారం విద్యార్థులను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి సన్మానించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరంలో బానోతు అరుణ్‌ఎంబిబిఎస్ గాంధీ ఆసుపత్రిలో సీటు సాధించగా, భాను ప్రేమ్ కుమార్, జాటోతుశ్రీరామ్, బాదావత్ శ్రీకాంత్ లు ఐఐటి వారణాసి ,హైదరాబాదులో సీట్లు సాధించి ఉన్నత చదువులను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను శాలువా షీల్డ్‌లతో సత్కరించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయంగా అందించారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత చదువులలో రాణించాలన్నారు ప్రతి విద్యార్థి గొప్ప ఆశయంతో చదివి తల్లిదండ్రులు, గురువులపేర్లను నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్ , మేడి రమేష్ గౌడ్.వల్లా వేణు, ప్రదీప్ చౌదరి, బద్రు, విష్ణు, వెంకటేశ్వర్లు వీరాచారి గణేష్, కృష్ణమోహన్, వైనాలరాజు, కాపర బోయి న రమేష్. తదితరులు పాల్గొన్నారు.

నడికూడ హాత్ సే హాత్ జోడో యాత్రలో రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-నడికూడ



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా పరకాల నియోజకవర్గం లోని నడికూడ మండలంలోనికంఠాత్మకూరు గ్రామంలో పార్టీజెండా ఆవిష్కరించి జోడో యాత్ర ప్రారంభించారు. అనంతరం ధర్మారం, నడికూడ, పులిగిల్ల, రాయపర్తి, నరసక్కపల్లి గ్రామాలలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్‌పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పులిగిల్లగ్రామంలోని సమ్మక్క-సారలమ్మలను దర్శించుకు న్నారు.

అనంతరం పులిగిల్ల నుండి పాదయాత్ర చేస్తూ బయలుదేరిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పరకాల మండలం మలకపేట మీదుగా పరకాల సభ స్థలానికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో పాల్గొనడంతో ప్రధాన రహదారులు అన్ని కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు మండల నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కి మెడికల్ కాలేజ్ పీజీ ఫస్టియర్ విద్యార్థిని దారవత్ ప్రీతి చికిత్స పొందుతూ నిమ్స్ హాస్పిటల్లో మరణించింది. దీనికి కారణమైన నిందితుడు సైఫ్‌ని కఠినంగా శిక్షించి కేఎంసీ ప్రిన్సి పాల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి చావువెనకాల ఒక ర్యాగింగ్ అనే కాదు, మిగతా కొన్ని విషయాలు కూడా విచారణలోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవి కుమార్, వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ రాజేశ్వరి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి బస్సుకే నాగరాజు, వరంగల్ తూర్పు మహిళ కన్వీనర్‌లు పుష్పితలయ, లక్ష్మీ, వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, మండల కన్వీనర్ నీలిమ, సుమలత, ఇల్లందుల సుమలత, వినయ్,కుమార్ పాల్గొన్నారు.

బైరి నరేష్ పై దాడిని ఖండిస్తున్నాం : సీపీఎం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈరోజు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆదర్శ లా కాలేజీ ఫ్రెషర్స్ పార్టీకి నాస్తిక సమాజం నాయకుడు బైరి నరేష్ వచ్చి పాల్గొని తిరిగి పోలీసుల వాహనంలో వెళుతున్న సమయంలో కొంతమంది పోలీసుల సమక్షంలోనే పోలీస్ వాహనంలో చొరబడి నరేష్ పై దాడి చేయడం అత్యంత దుర్మార్గమని దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ దాడిని ప్రజలు ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని ఘటన పట్ల నిరసన వ్యక్తం చేయాలని

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే దాస్యం ధ్యేయం

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ ధ్యేయమని హన్మకొండ జిల్లా అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ న్యూశాయంపేట ప్రభుత్వ పాఠశాలలో టిఆర్ఎస్ యువనాయకులు దోమ కుంట్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశవరెడ్డి మాట్లాడుతూ శాయంపేట పాఠశాలకు జిల్లాలోనే మంచి పేరు ఉందని అంతేకాక ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం ఈపాఠశాలను దత్తత తీసుకున్నాడని అందుకే పాఠశాల అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాల విద్యార్థులకు దోమకుంట సంతోష్ రూ.2 లక్షల విలువచేసే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎంఎం స్వామి,నాయకులు దోమకుంట్ల రాజ్ కుమార్, ఎస్ ఎమ్ చైర్మన్ జూపాక రమేష్,ఉపాధ్యాయులు ఏం సుమలత దేవమని, పుష్పలత, సిహెచ్ రవీందర్ రాజు, భాస్కర్ చంద్రమోహన్, నరేందర్ ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేరు వేరు ఘటనలో పలువురుపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వేరువేరు ఘటనలో పలువురుపై కేసు నమోదు అయినట్లు ఎస్సై తోట మహేందర్ సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఖల్‌నాయక్ తండాకు చెందిన లావుడ్య ఇరు కూతురు నాగేశ్వరి 17 సంవత్సరాలు నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతుంది ఈ క్రమంలో ఆమె తల్లిదండ్రులు 25వ తేదీన పొలం పనులకు వెళ్లి తిరిగి వచ్చేసరికి తమ కూతురు ఇంట్లో కనబడకపోవడంతో నిన్నటి రోజు నుండి మొత్తం బంధువుల ఇండ్లలో వెతికిన ఫలితం లేకపోతెసరికి తమ కూతురు కనబడటం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

పెళ్లిలో రభస చేసిన వ్యక్తులపై కేసు నమోదు

పెళ్లిలో రభస చేసిన వ్యక్తులపై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ తోట మహేందర్ ఒక ప్రకటనలు తెలిపారు కేసు వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బోజరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పెళ్లి భరత్ లో అల్లరి చిల్లరగా రభస చేసిన అఖిల్, చందు ,శివ ,ఈశ్వర్ పలు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు రభస చేశారని అదే గ్రామానికి చెందిన అమ్మాయి తల్లి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసు తెలిపారు.

ప్రీతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కాజీపేట

ప్రీతి ఆత్మహత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా మండల కార్యదర్శి మచ్చ లలిత అన్నారు. కాజీపేట ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టరు. ఈ సందర్భంగా కార్యదర్శి మచ్చ లలిత మాట్లాడుతూ ప్రీతికి న్యాయం చేయాలని కంప్లైంట్ చేసినప్పటికీ ప్రిన్సిపాల్, హెచ్ఓడిల నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోలేదు, వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కాకతీయ పీజీ విద్యార్థి ప్రీతికి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆత్మహత్యకు పాల్పడడానికి కారకులైన నిందితులను చట్టపరంగా పరంగా శిక్షించడానికి న్యాయ విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రీతి ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రితిధి ఆత్మహత్య కాదన్నారు. ప్రస్తుతం మహిళలపై వేధింపులు అధికంగా పెరుగుతున్నాయని మహిళల వేధింపులకు గురికాకుండా, ప్రీతి లాంటి ఆత్మహత్యలు పునరావతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలలు ఆఫీసులో, కాలేజీలలో పలు రకాల వేధింపులకు గురవుతున్నారన్నరు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్రవంతి, గుగులోతు లలిత, కొట్టే రజిత, సునీత యాదవ్, అరుణ, జ్యోతి,నాయకులు బొట్ల కుమారు, రమేష్, చిరంజీవి, కోటేశ్వర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలి

వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇంచార్జీ మారంరెడ్డి కౌటిల్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ర్యాగింగ్ భూతానికి బలైన విద్యార్థి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వైస్సార్ తెలంగాణ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మారంరెడ్డి కౌటిల్ రెడ్డి డిమాండ్ చేశారు.హన్మకొండలోని నయిమ్ నగర్ లో ఆ పార్టీ కార్యాలయంలో ప్రీతి, రక్షిత, ఉషారాణి లకు చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి మాట్లాడారు. ర్యాగింగ్ భూతానికి బలైన మెడికల్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత, ప్రేమ పేరుతో మోస పోయిన ఉషారాణి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలని, ర్యాగింగ్ చట్టాలు విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జి సుమిత్ గుప్తా, గ్రేటర్ వరంగల్ యూత్ ప్రసిడెంట్ నాగవెల్లి రజినీకాంత్, నెమలి పురి రఘు, శోభమ్మ, మసూద్, సునీత, కోమల, రమాదేవి, రాజు, రత్నం, విజయ్, సూరిబాబు, శ్రీకాంత్, డేవిడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో గ్రామాలను ఆదర్శంగా అభివద్ధి చేయడమే బిఆర్ఎస్ లక్ష్యమని సర్పంచ్ మాదాసి రజిత రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో రూ.20 లక్షల ఈజిఎస్ నిధులతో గ్రామపంచాయతీ నుండి పోచమ్మ గుడి వరకు నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రజిత రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లకు బీఆర్ఎస్ హయాంలోనే మహర్దశ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కక్కెర్ల రాజు,ఉపసర్పంచ్ సుగుణాకర్,వార్డు సభ్యులు నేరెళ్ల కమలాకర్,మాదాసి కష్ణ,అప్పని శీను,పోగుల రవీందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మాజీ సర్పంచులు ముల్క రాజు, వీరన్న, అరుణ,గ్రామ పార్టీ అధ్యక్షులు పోగుల సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

క్రీడల్లో మహిళలు క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని బిఆర్ఎస్‌మండల కన్వీనర్ వైస్ ఎంపీపీ కంది కష్ణారెడ్డి ,అన్నారు. సోమవారం మండల పరిధిలోని జాగతి విద్య నికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు జున్ను తుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడోత్సవాలు నాలుగు రోజుల పాటు జరుగుతాయని మండలంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని రూపొందించడానికి దోహదపడతాయని క్రీడల వల్ల పోటీ తత్వం పెరుగుతుందని దీని ద్వారా అన్ని రంగాలలో అభివద్ధి సాధించడానికి వీలు పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురారి రవి, సర్పంచులు , ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ గప్పర్, వెంకన్న, కట్టయ్య ,మహేందర్ ,ఎడ్ల మల్లయ్య, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సైఫ్‌కు ఉరి శిక్ష వేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్ కేఎంసి పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని. ప్రీతిమృతి పట్ల మా తెలంగాణ ఎరుకల సంఘం తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని రాష్ట్ర ఎరుకల సంఘం కార్యదర్శి పల్లకొండ కుమార స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెడికో వైద్యవిభాగంలో పీజీ చేస్తున్న సీనియర్ విద్యార్థి సైఫ్ ర్యాగింగ్ పట్ల ప్రీతి చనిపోయిందని,ప్రీతి ఆత్మకి శాంతి కలగాలంటే ర్యాగింగ్ చేసిన సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్‌ని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మెడికో ప్రీతి మృతిపట్ల రూ.1కోటి నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, కేఎంసీ పీజీ వైద్య ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షకు అర్హులైన వారిని కఠినంగా శిక్షించి పూర్తిగా సమగ్ర విచారణ జరిపించాలనిప్రభుత్వాన్ని కోరారు.

వైద్య విద్యార్థి మృతికి రెడ్‌క్రాస్ సంతాపం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం సోమవారం రెడ్ క్రాస్ భవన్ లో జరిగింది. ముందుగా పాలకవర్గం కేఎంసీ పి. జి. వైద్య విద్యార్థి దారావత్ ప్రీతినాయక్ చిత్రపటానికి పూల మాల వేసి పాలకవర్గం సిబ్బంది మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ విషాద సమయాన వారి కుటుంబసభ్యులకు పాలకవర్గం ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. అదేవిదంగా చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమావేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ పాలకవర్గ సమావేశం లో ఆదాయ వ్యయ పరిశీలన, రెడ్‌క్రాస్ ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలక వర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బొమ్మినేని పాపి రెడ్డి, పెద్ది వెంకట నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవో డైరీ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్‌జీవో డైరీ ఆవిష్కరణను విజయవంతం చేయాలని అధ్యక్షులు ఆకులరాజేందర్ అన్నారు. సోమవారం తమ కార్యాలయంలో టీఎన్జీఓస్ జిల్లా కార్యవర్గ సమావేశం హనుమకొండ జిల్లా టీఎస్‌జీఓస్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మార్చ్ ఆరవ తేదీన జరుగబోయే జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం,డైరీ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయుటకు జిల్లా కార్యవర్గం పూర్తి సహాయ సహకారాలు అందించాలని అన్నారు.సమావేశం లో కేంద్ర సంఘం అధ్యక్షులు మమిళ్ళ రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి రాయికంటి ప్రతాప్, జిల్లా మంత్రివర్యులు ,శాసన సభ్యులు,జిల్లా అధికారుల దష్టికి టీ ఎన్ జి వో సమస్యలు తీసుకు పోవడం జరుగుతుంది అని అన్నారు.కావున జిల్లాలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అన్నారు.అదే విధంగా ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు కూడా టీ ఎన్ జీ ఓస్ పక్షాన పెద్ద ఎత్తున చేస్తామని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం అందుబాటులో ఉంటామని ఎలాంటి సమస్యలు వున్న తమ దష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు,యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు షణిగారపు శ్యామ్ సుందర్, కార్యదర్శి భూక్యా రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైఫ్‌నీ ఉరితీయాలి

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం

డాక్టర్ ప్రీతి మృతిని నిరసిస్తూ మండలంలోని జేఏసీ పిలుపులో భాగంగా విద్యాసంస్థలను బందుకు పిలుపు నివ్వడం జరిగిందని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. గిరిజనుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే భవిష్యత్తులో గిరిజన అమ్మాయిలు ఇంట్లోనే ఉండాలి పై చదువులు చదవడానికి భయపడుతున్నారని, అగ్రవర్ణాల కులాల వారి విషయంలో ఏ అమ్మాయి కైనా అన్యాయం జరిగితే వెంటనే ఎన్కౌంటర్లు చేస్తారని, అదే గిరిజన జాతి విషయంలో గిరిజన అమ్మాయిలకు ఏదైనా జరిగిన ప్రభుత్వం స్పందించదని, దీనిపట్టి తెలంగాణ ప్రభుత్వ వ్యవహారం తెలుస్తూనే ఉన్నదని, ఆ సైకో సైఫ్‌కి వెంటనే ఉరి తీయాలని లేదా ఎన్కౌంటర్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలు బంద్ చేపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సాయి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థి ప్రీతి మరణం బాధాకరం

పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి మరణం అత్యంత బాధాకరమని బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీతి మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచిన డాక్టర్ ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ తరుపున భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు అరికట్టడంపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభించాలన్నారు. సీనియర్ విద్యార్థుల ఆలోచన ధోరణి మారాలని సూచించారు. కొత్తగా కాలేజీలోకి అడుగుపెట్టిన వారిని స్నేహపూర్వకంగా అక్కున చేర్చుకుని తమ కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని యువతకు హితువు పలికారు.

ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి...

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్

ప్రీతి ఆత్మహత్య ప్రభుత్వ హత్య అంటూ పిడిఎస్యు ఆధ్వర్యంలో సోమవారం మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిషేధాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందనటానికి ప్రీతీ ఆత్మహత్యమే నిదర్శనం అని అన్నారు. ఈ ఆత్మహత్యకు పూర్తి బాధ్యత తెలంగాణ ప్రభుత్వంవహించాల్సి ఉంది. కానీ వారి కుటుంబంలో ఒకరికిఉద్యోగం,30లక్షలు ఎక్స్‌షియా ప్రకటించి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిరు, రాకేష్, ప్రదీప్, జైపాల్, తరుణ్, అఖిల్, మణికంఠ, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి...

సైఫ్ అనే సైకోని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ర్యాగింగ్ నిరోదక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం వలనే ప్రీతి చనిపోయిందని టీఈజీఏ రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్ మండి పడ్డారు. ప్రీతి ఆత్మహత్య చేసుకోలేదని, ముమ్మటికి హత్యేనని హత్యచేసిన సైఫ్ ను ఊరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి జీవించి ఉంటే మెడికో విద్యార్థిగా మంచి భవిష్యత్తు ఉండేదని, ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని అమలు చేయకుండ ప్రీతి మరణానికి పరోక్షంగా కారణమైన ప్రిన్సిపాల్, సూపరిండెంట్‌లను కఠినంగా శిక్షించి, ఒక కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, గ్రూప్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నల్ల బ్యాడ్జీతో నిరసన చేయడం జరిగింది. ప్రీతి ఆత్మశాంతించాల ని మౌనం వహించారు.కార్యక్రమంలో నర్సయ్య పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

నవతెలంగాణ-జనగామ

ఐక్యమత్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు అన్నారు. నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో నర్మెట్ట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి తండ్రి పెద్ది సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి వరంగల్ జిల్లా సిద్దిపేట జిల్లాల 24, 25,26 లో జరిగే కబడ్డి టోర్నమెంట్ ను మచ్చు పహాడ్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్లు ఆదివారం పూర్తి అయినాయి. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి హాజరైనారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ టోర్నీ విజేతగా నిలిచిన అలేర్ టీమ్ కు 30 వేలు, రెండవ బహుమతి వల్మిడి టీమ్ 25వేలు, మూడవ బహుమతి బ్రమ్మన కొత్తపల్లి 20వేలు, నాల్గోవ బహుమతి అశోక్ నగర్ 15వేలు, ఐదవ బహుమతి మచ్చుపహాడ్ టీమ్ 10 వేలు, అరువ బహుమతి అగపేట 8వేలు రూపాయల మేమెంటో అందజేశారు. ఈ టోర్నీ నిర్వహణ దాత నర్మెట్ట తరిగొప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సర్పంచ్ శివరాజు, ఎంపీపీ గోవర్ధన్,నర్మెట్ట జెపిటిసి శ్రీనివాస్ మద్దూరు జెడ్పిటిసి కొండల్ రెడ్డి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా చైర్మన్ వై కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సురేష్, సర్పంచులు కిరణ్ స్పోర్ట్స్ యూత్ అధ్యక్షులు పరశురాములు, జి.రాజశేఖర్ ఆర్ రాజశేఖర్, రమేష్ రాజు రంజిత్ క్రీడాకారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ఎంపీటీసీలు యువజన సంఘాలు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఒక విప్లవ కెరటం

నవతెలంగాణ-తొర్రూరు

ఆజాద్ చంద్రశేఖర్ కవిప్లవ కెరటం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కేంద్రం విశ్రాంతి భవనంలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనఘననివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారత స్వతంత్ర సమర యోధుడు, 20 శతాబ్దంలో సాయుధ పోరాటం బాట పట్టిన తొలి భారతీయ విప్లవ యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ భారతీయ హృదయాలలో 92 ఏళ్ల తర్వాత కూడా సుస్థిర స్థానాన్ని పొందిన స్వతంత్ర సమరయోధుడుని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్,మండల ప్రెసిడెంట్ కొండ్లే ఉమేష్, జిల్లా సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గారవీరస్వామి, డివిజన్ జాయింట్ సెక్రెటరీ యాసారపు భాస్కర్,కుతాటి రమేష్, మండల కమిటీ మెంబర్ శ్రీకాంత్, నరసింహులపేట జాయింట్ సెక్రెటరీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ, వివోఏల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఎల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు యస్.రమ తెలిపారు. సోమవారం సిఐటియు ఆఫీసులో చింతా మౌనిక అధ్యక్షతన ఐకెపి వివోఏ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ మహిళల్లో ఆర్థిక చైతన్యం పెంపొందించే క్రమంలో డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు నిర్వహణలో కీలక భూమిక పోషిస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వం స్పందన సరిగాలేదని విమర్శించారు. తక్షణమే ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్‌నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళల నుండి తీవ్రమైన ఒత్తిడి నెలకుందని వెంటనే అభయస్తం, విఆర్ఎల్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనలో భాగంగా మార్చి 16, 17,18 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని, ఈ సమ్మెలో ఐకెపి విఓఏలతో పాటు డ్వాక్రా గ్రూపు మహి ళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, ఐకెపి వివోఏ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు వెలిశాల సుధాకర్, కృష్ణవేణి, నెహ్రూ, పురుషోత్తం, శ్రీలత, అశోక్, కళ్యాణ్, ఉమ, వినోద, పవన్, లలిత, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా కోటిలింగాల జాతర

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల గ్రామంలో కోటిలింగాల జాతర 26 నుండి 29 వరకు మూడు రోజులపాటు కోటిలింగాల జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి కొనసాగుతుంది. జాతరలో భాగంగా ఆదివారం చీకటయపాలెం నుండి దేవర పెట్టెను హరిపిరాల గ్రామమునకు తీసుకువచ్చి తండు వంశస్తుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం దేవరపెట్టేతోపాటు గంపలతో యాదవులంతా లింగమంతుల స్వామి వద్దకు చేరుకొని సోమవారం ముద్దేరాపోలు. బొట్టు కంకణం కార్యక్రమాలు అదేవిధంగా మంగళవారం చంద్రపట్నం వేయడం జరుగుతుందని,బుధవారం నెలవారీ బోనంతో జాతర ముగిస్తుందని కోటిలింగాల పూజారులైన తండు వంశస్థులు తెలిపారు. సోమవారం ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. హరిపిరాల గ్రామంతో పాటు చీకటాయపాలెం చెర్లపాలెం గోపాలగిరి గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి జాతరలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారి భాస్కరాచార్యులుతో పాటు యాదవులు పెద్ద గొల్ల వెంకన్న,సారాక గొల్ల ఐలయ్య, పూజారులు తండ రామస్వామి,తండలింగయ్య, తండఅశోక్, తండ యాకయ్య తండ, లింగమూర్తి, తండ రవి తండ సురేష్, పాల్గొన్నారు.

ఆదివాసుల ఆత్మబంధువు జనార్ధన్ సార్

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసుల ఆత్మబంధువు ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ సార్ అని ఆదివాసి ఉద్యోగ సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య, సుంచ సారయ్య లు అన్నారు. ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ 21 వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జనార్ధన్ సార్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగులు చాట్ల పొట్టయ్య, దారం లింగయ్య, మంకిడి ఉపేందర్, మోకాళ్ల గిరిబాబు, పూనెం లక్ష్మి నర్సు, వట్టం శ్రీనుబాబు, బుర్క శ్రీరాములు, తురుస కృష్ణ, నారాయణ, శ్రీను, పునెం సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రత్యేక రాష్ట్ర కలసాకారం కావడంలో కీలకమైన తెలంగాణ ఉద్యమకారుల ప్రయోజనార్థం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో మార్చి 12న హైదరాబాదులో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు కరపత్రాలను సోమవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రొఫెసర్ జయశంకర్ బాటలో నడుస్తూ తెలంగాణ పునర్నిర్మాణం, ప్రజాస్వామిక,సామాజిక తెలంగాణ కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరేందుకై మార్చి 12న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో 20 శాతం తెలంగాణ ఉద్యమకారులకు కేటాయిం చాలనే పలు డిమాండ్లతో సదస్సు కొనసాగనుందని తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వైస్ చైర్మన్ పరీదుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి పి.సుదర్శన్ రెడ్డి,సింగారం రవీందర్, రాష్ట్ర కమిటి నాయకులు వీరాస్వామి, జంగా సుదర్శన్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎన్ఫోర్స్మెంట్ దాడులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రత్తిరాంతండ గ్రామంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రజిత ఆధ్వర్యంలో గుడుంబా స్థానాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై రజిత తెలిపారు. సోమవారం 25 లీటర్ల నాటు సారాను స్వాధీనపరచుకొని 400 లీటర్ల బెల్లం పానుకను ధ్వంసం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడుంబా తయారుచేసిన వారిపై అమ్మిన వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక్రమించినట్లయితే వారిపై కఠినమైన చర్య ఉంటుందన్నారు. గుడుంబా తయారు కోసం బెల్లం అమ్మిన వారిపై కొన్న వారిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి నలుగురు తహసిల్దార్ యోగేశ్వరరావు వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ పోలీసులు కుమారస్వామి వెంకటస్వామి వెంకన్న రామ సుమన్ ఉన్నారు.

ఉత్తీర్ణత శాతం వంద శాతం సాధించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో పదవ తరగతి ఉత్తీర్ణ శాతం 100% సాధించాలని అదేవిధంగా 10/10 విద్యార్థులసంఖ్య కూడా పెరగాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి వసతి గృహాల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశ్రమ హై స్కూల్ వసతి గృహాల అధికారులతో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి పదవ తరగతి ఫలితాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆదనపు సంచాలకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఆశ్రమ హై స్కూల్స్ వసతి గృహాల నిర్వహణ బాధ్యతాయుతంగా తీసుకోవాలని పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు.జిల్లాలో కొత్తగూడ ప్రాంతంలో పర్యటించి హై స్కూల్స్‌ను సందర్శించడం జరిగిందన్నారు. స్థానిక పండగల పేరుతో విద్యార్థుల హాజరు శాతం తగ్గిందని గమనించడం జరిగిందన్నారు. పండుగలు వస్తుంటాయి పోతుంటాయి ప్రతి విద్యార్థికి పదవ తరగతి పరీక్షలు ఒకసారి వస్తాయని సదరు విద్యార్థికి పరిస్థితులు తెలియజేసి అవగాహన పరచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందన్నారు. పరీక్షలు వస్తున్నాయి అనగానే ప్రతి ఇంటిలో విద్యార్థిని తండ్రి ఎలా పట్టించుకుంటాడో పాఠశాలలో కూడా అదేవిధంగా శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి పాఠశాలకు సామర్థ్యం ఉన్నంత మేరకే విద్యార్థులు ఉండాలని అదనంగా విద్యార్థులను తీసుకోరాదన్నారు. హకీంపేట కిన్నెరసాని వంటి క్రీడా పాఠశాలలో క్రీడాలపట్ల అత్యధిక శ్రద్ధ చూపుతాయని తద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం ఉంటుందని ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టగలుగుతారన్నారు. విద్యార్థిని పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రద్ధ పెట్టగలిగినప్పుడు ఆ విద్యార్థి జీవితమంతా ఆ ఉపాధ్యాయుని గుర్తుపెట్టుకోగలుగుతారన్నారు. ఉదాహరణగా ఒక వార్డెన్ ఇచ్చిన సహకారంతో ఐఏఎస్ సాధించిన ముత్యాల రాజు విషయం తెలియజేశారు.ప్రతి విద్యార్థి గతంలో ఎలా ఉన్నాడు ప్రస్తుతం ఏ విధంగా ఉన్నాడు అనే ట్రాక్ రికార్డు ప్రతి ఉపాధ్యాయుడు వద్ద ఉండాలని సూచించారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మ పేట మండలం అంకంపాలెంలో హాస్టల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి నిరాశ నిస్పృహలకులోను కాగా ఉపాధ్యాయుడు ఇచ్చిన కౌన్సిలింగ్‌తో విద్యను అభ్యసించి ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం చేస్తూ ఆ ఉపాధ్యాయుని నిత్యం గుర్తు చేసు కుంటు న్నాడని తెలియజేశారు. ఇది నా స్కూలు నా హాస్టల్ నా పిల్లలు అనుకుంటేనే తప్ప లక్ష్యాలు సాధించలేము అని గుర్తు చేశారు. విద్యార్థులను ఇన్నోవేటర్స్‌గా తీర్చిదిద్దేందుకు నిరం తరం తప్పించాలన్నారు ప్రతిరోజు వాకింగ్ యోగా వంటివి చేయించాలని టైం టేబుల్ ప్రకారంగా చదివిస్తూ వారిని మానసికంగా దఢంగా చేయవలసిన బాధ్యత హాస్టల్ వార్డెన్స్‌పై ఉందన్నారు. అధికారులు స్థానికంగా ఉండగలిగితేనే ఇది సాధ్యమవుతుందని అది గుర్తుంచుకోవాలన్నారు.ఉత్తమఫలితాలు సాధించిన పాఠశాలలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమం ఉప సంచాలకులు ఎర్రయ్య సహాయ గిరిజన సంక్షేమం అధికారిని సత్యవతి ఏవో ట్రైబల్ వెల్ఫేర్ జి నాగసాగర్, వార్డెన్స్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కారించాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యలను పరిష్కారించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ పలు సమస్యలకై ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు గ్రీవిన్స్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామానికి చెందిన రైతులు మైసమ్మ చెరువు క్రింద సాగు చేస్తున్న రైతుల భూములకు చెరువు పైన ఉన్న కొంత మంది రైతులు నీరు అందకుండా ఆపుతు న్నారని తద్వారా పంటలు ఎండిపోయి నష్టం జరుగుతుందని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబాబాద్ మండలం మాల్యాల గ్రామానికి చెందిన గర్రెపల్లి శైలజ సర్వే నెం. 66/అ/18,71/అ/14లోగల 9ఎకరాల 24 గుంటల నా స్వంత భూమిలోమాల్యాల గ్రామ శివారు దామ్య తండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నా ప్రమేయం లేకుండా నా భూమిలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని అట్టి భూమిలో క్రీడా ప్రాంగణాన్ని తొలగించి నాకు తగిన న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ పట్టణా నికి చెందిన రామంచ కవిత తన భర్త చనిపోయి కుటుంబం ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డు కూడా లేదని, రేషన్ కార్డు ఇప్పించి వితంతు పిన్షన్ మంజూరు చేయాలని కోరారు. దంతాలపల్లి మండలానికి చెందిన యెల్లు విశ్వనాథం తన పేరున పట్టా అయి ఉన్న 12 ఎకరాల 30 గుంటల భూమికి సంబంధించిన యాసంగి పెట్టుబడి సాయం కింద రైతుబంధు తన ఖాతాలో డబ్బులు పడలేదని వెంటనే తన సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. డోర్నకల్ మండలానికి చెందిన ఎస్కే ఆశ తన భర్త మరణించాడని తనకున్న ఇద్దరు పిల్లలను కూలి చేసుకుంటూ పోషిస్తున్నానని తన కూతురు వికలాంగురాలు అని సిమెంట్ దిమ్మెలపై ప్లాస్టిక్ కవర్ కప్పుకొని ఇంటిలో ఉంటున్నానని వికలాంగుల కోట కింద నాకున్న స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం చేయగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (84) దరఖాస్తులను కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలకై పరిష్కారం కొరకు ఆదేశించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించమని ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11:00 నుండి 2:00 వరకు ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానన్నారు. సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలన్నారు.

నేడు వాహనాల వేలం : ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్

నవతెలంగాణ- ములుగు

నేడు స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ప్రొహిబిషన్ ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధి వేరువేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను వేలం వేస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ధరావతుగా 50 శాతం సొమ్మును ముందస్తుగా చెల్లించి మిగిలిన సొమ్మును వాహనం పొందిన తర్వాత అదే రోజు చెల్లించాలన్నారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకోవాలని, వేలంలో వాహనం తీసుకొనే వారు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాహనాల వేలం నేడు(మంగళవారం) ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహింస్తామని ఆయన తెలిపారు

నేడు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాలయంలో నేడు(మంగళవారం) కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేయునట్లు మండల తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడిచెర్ల గ్రామంలో 9, ఆన్ సాన్ పల్లిలో 1, చిన్నతూండ్లలో 4, కొండంపేటలో 6, మల్లారంలో 2, నాచారంలో 4, పెద్దతూండ్లలో 1, వల్లేంకుంటలో 1, మొత్తం 28 కల్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుబుక్కు జిరాక్స్ పత్రాలతో పాటు రెవెన్యూ స్టాంపులను తీసుకురావాలని కోరారు.

బెల్టుషాపులపై ఎక్సైజ్‌శాఖ అధికారుల దాడులు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల,మల్లారం,పెద్దతూండ్ల గ్రామపంచాయతీల పరిధిలో యథేచ్ఛగా ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నడుపుతున్న బెల్టుషాపులపై కాటారం ఎక్సైజ్ శాఖ అధికారులు గత నాలుగైదు రోజుల క్రితం దాడులు నిర్వహించి భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బహిరంగ ఆరోపణలు వస్తున్నాయి. ఆకస్మికంగా బెల్టుషాపులపై దాడులు నిర్వహించిన విషయాన్ని, మద్యం స్వాధీనం చేసుకున్న విషయాన్ని బహిర్గతం చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు గోప్యంగా ఉంచడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని తిరిగి బెల్టుషాపుల నిర్వహకులకే చేరవేసినట్లు పలువురు గుసగుసలాడటం గమనార్హం. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులను అడిగే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.



పార్టీ నుంచి కౌన్సిలర్ సరళ బహిష్కరణ : బీఆర్ఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపల్ పరిధి 15వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ నాగవెల్లి సరళ రాజలింగమూర్తిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ.. 15వ వార్డ్ కౌన్సిలర్ భర్త పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రజా వ్యతిరేక, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు అవలంభిస్తూ అటు పార్టీ ఇటు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ నాగవెల్లి సరళ రాజలింగమూర్తిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, సిరుప అనిల్, జక్కం రవికుమార్, పిల్లల మర్రి శారద నారాయణ, చల్ల రేణుక, మేకల రజిత మల్లేష్, దార పూలమ్మ, భాను రజిత జుమ్ములాల్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నల్లెల్ల కుమారస్వామి సేవలు మరిచిపోలేనివి

- కాంగ్రెస్ మండల మహిళా నాయకురాలు ఏనుగు సునిత

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి నల్లెల్ల కుమారస్వామి చేసిన సేవలు మరచిపోలేనివని మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు పసర వార్డు సభ్యురాలు ఏనుగు సునిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి సంతాప సభ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కుమారస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కుమారస్వామి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, మిరియాల కృష్ణ, గోపిదాసు రజిని, ఎండి.మాజిత్, ధారావత్ ఉష, ఏనుగు సునీత, దేపాక సుకన్య, జోగు శ్రీదేవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వదీప్తి వార్షికోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో నిర్వహిస్తున్న విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రయివేటు పాఠశాల 7వ వార్షికోత్సవం సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎంకె సుదర్శన్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ సిద్ది లింగమూర్తి, వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే అర్హులైన ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్యాలు,పాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవా నాయక్,కొప్సన్ ఆయూబ్ ఖాన్, ట్రస్మా జిల్లా కార్యదర్శి సంపత్ రావు, ఉప సర్పంచ్ మమత, పాఠశాల ఎడ్యుకేషన్ కార్యదర్శి జోషిప్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలోని ఎరువు దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సోమవారం తనిఖీలు నిర్వహించారు. నాలుగు దుకాణాలలో రికార్డులను, స్టాక్ నిలువలు, బిల్ పుస్తకాలు, స్టాక్ ఇన్వాయిస్లను పరిశీలించారు. రికార్డు, స్టాక్ ఇన్వాయిసులను సమర్పించకపోవడంతో పట్టణంలోని నాలుగు దుకాణాలకు యూరియా నిల్వలను అమ్మకాలను నిలుపుదల చేస్తూ నోటీసులు ఇచ్చారు.

కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం ఇస్తాం

నవతెలంగాణ - ములుగు

అర్హులైన పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. పార్టీ ములుగు మండలం యపలగడ్డ శక్తి కేంద్రంలో సోమవారం ప్రజా గోసా బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్టంలో కేసీఆర్ కుటుంబ అవినీతి పాలన చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీలకు 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదన్నారు. దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధం అని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే తట్టెడు మట్టి పోసి కూడా అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. బీజేపీకి అవకాశం ఇవ్వండి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు భూక్య జవహర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, శక్తి కేంద్ర ఇన్చార్జి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రీతిది ముమ్మాటికి హత్యే : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

సీనియర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసిన మెడికల్ పీజీ విద్యార్థి మత్యువుతో పోరాడి మృతి చెందిందని, ఆమెది ముమ్మాటికి హత్యే అని ఫిర్యాదు చేయగానే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రీతి మరణం బాధాకరమని, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దారుణమైన ఘటనలు జరుగుతున్న సీఎం స్పందించడం లేదని, క్రిమినల్స్ ఏం చేసినా బీఆర్ఎస్ పాలనలో చెల్లుతుందని ప్రీతి సంఘటన ఇందుకు నిదర్శనమన్నారు. ఆయన వెంట నాయకులు తంగళ్ళపల్లి శ్రీధర్, కపానేష్, ఓదెలు, రాజు తదితరులు ఉన్నారు.


భూపాలపల్లిలో వేడెక్కుతున్న రాజకీయాలు

- జిల్లాలో కేటీఆర్, రేవంత్, సంజయ్ పర్యటన
- మూడు పార్టీలు.. ముగ్గురు నేతలు
- పరస్పర విమర్శల దాడులు
- నేడు మరోసారి రేవంత్ పర్యటన









నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికలను తలపించే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతల వరుస పర్యటనలతో ఒక్కసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజకీయం మారిపోయింది. ఈనెల 22న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జిల్లాలోని చిట్యాల మొగలపల్లి మండలాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఈనెల 23న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖమంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రంలో పర్యటించి బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం ఈనెల 24న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కాటారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఇదే క్రమంలో నేడు జిల్లా కేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. దీంతో జిల్లాలో ముందస్తు ఎన్నికల వాతావరణం నెలకొంది.

ఈనెల 22న జిల్లాలోని చిట్యాల, ముగ్గులపల్లి మండలాలలో చేపట్టిన హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో రాష్ట్ర ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని పిలుపునిచ్చారు. 2024లో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని, ప్రగతి భవన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు దాన్ని దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల విద్యార్థు లకు ఉన్నత విద్యనందించే విధంగా అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ భూ కబ్జాలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల భూముల ను కబ్జాచేయడంతో పాటు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని విమర్శల దాడి చేశారు. అలాగే ఈనెల 23న జిల్లాలో పర్యటించి అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని తెలంగాణను పిచ్చోళ్ళ చేతికి ఇవ్వొద్దంటూ .రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందే బీజేపీ, కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కులం . మతం పేరుతో మంటలు లేపుతూ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెడుతు న్నారంటూ ధ్వజమెత్తారు. దేశంలో 75 ఏళ్ల పాలనలో 50 ఏళ్ల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్సే పాలించినా ఏం చేశారంటూ రేవంత్ రెడ్డిపై.. విమర్శల దాడి చేశారు. అలాగే తుపాకి రాముడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అధికారం కోసం రాష్ట్ర ప్రజలను తన మాటల గారడీతో మోసం చేస్తున్నా. రంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈనెల 24న కాటారం మండల కేంద్రంల నిర్వహించిన మొదటి విడత పాదయాత్ర ముగింపు సభలో విమర్శలు చేశారు. కమిషన్ల కోసమే జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఇలా విమర్శలు, ప్రతివిమర్శలతో జిల్లాల రాజకీయం వేడిక్కింది. ఈ క్రమంలో నేడు మరోసారి రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని కాసింపల్లి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు యాత్ర నిర్వహించనున్నారు. ఏది ఏమైనా గత పది రోజులుగా జిల్లాలోమూడు ప్రధాన పార్టీల ముఖ్య నేతల వరుస పర్యటనతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

పాత్రోపురంలో ముగిసిన కంటి వెలుగు

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని పాత్రోపురం గ్రామంలో పద్నాలుగు రోజులపాటు జరిగిన కంటి వెలుగు ప్రోగ్రాం సోమవారం ముగిసిందని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ, కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారి బి. నరహరి సోమవారం తెలిపారు. గ్రామంలో పద్నాలుగు రోజుల పాటు నిర్వహించిన కంటివెలుగు శిబిరంలో 1565 మందిని పరీక్షించామని 170 మందికి రీడింగ్ గ్లాసెస్, 220 మందికి దూరం, దగ్గరి చూపుకు సంబంధించిన ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ పెట్టామన్నారు. ఆపరేషన్ అవసరమున్న 135 మందిని రీజినల్ ఐ హాస్పిటల్ కు రిఫర్ చేశామన్నారు. కంటి వెలుగు శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మంగళవారం నుండి వీరభద్రవరం గ్రామాల కంటి వెలుగు కార్యక్రమం నాలుగు రోజుల పాటు ఉంటుందని గామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సులు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

నవ తెలంగాణ-మల్హర్ రావు.

అంధత నివారణయే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నరసింహమూర్తి కోరారు. సోమవారం సర్పంచ్ శనిగరపు రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, ఎంపిడిఓ ప్రారంభించారు. కంటి వెలుగు క్యాంపులో వైద్యులు అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : జడ్పిటిసి గండ్ర పద్మ సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి గండ్ర పద్మ సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్దారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని వైస్ ఎంపీపీ విడిదిని అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరానికి హాజరై కంటి అద్దాలు తీసుకోవాలన్నారు.అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు చేసుకోవాలన్నారు. సర్పంచ్ గండ్ర ఆగం రావు కార్యదర్శి ముక్కెర హేమంత్ నాయకులు భాస్కర్ .నారాయణ. ఏఎన్ఎంలు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

కంటివెలుగును ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరంను సోమవారం ఎంపీడీవో ఏం శంకర్‌నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారితో ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువతి, యువకులు, వద్దులు వైద్య శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అర్హులైన వారికి వెంటనే కంటి అద్దాలు ఇస్తారన్నారు. ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. మహదేపూర్ పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శివరాన్ని సర్పంచి లస్మయ్య సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలనేకోరారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ వెంకటేష్ డాక్టర్ సుస్మిత, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ ని కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ - ములుగు

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్ రెడ్డిని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఎంపీఎ పుట్టినరోజు కావడంతో వారు శుభాకాంక్షలు తెలిపారు.

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రతి జనసేన కార్యకర్త భద్రత భరోసా కోసం అధినేత పవన్ కళ్యాణ్ రూపొందించిన ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, 50 వేల రూపాయల ప్రమాద బీమా తో కూడిన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మంథని నియోజక వర్గంలో ప్రారంభం అయిందని జనసేన కార్యకర్తలు అందరూ పార్టీ సభ్యత్వం స్వీకరించాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు, మహాదేవపూర్ మండలనాయకులు కాల్వ రాజశేఖర్ సోమవారం ప్రకటనల పేర్కొన్నారు. అలాగే ఇప్పటివరకు ప్రమాదవశాత్తు మరణించిన 96 మంది కార్యకర్తలకు ప్రమాద బీమా కింద నాలుగు కోట్ల 80 లక్షలు, ప్రమాదవశత్తు గాయపడిన 169 మంది జనసైనికులకి రూ.60 లక్షల80వేలు అందజేశారని తెలిపారు. ఈ నెల 28 లోపు సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి గల వారు 9848921091ల సంప్రదించాలన్నారు.

క్వారీలో అన్ని వర్గాలకు ఉపాధి

నవ తెలంగాణ-మల్హర్ రావు.

మండలంలో మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న చిన్న ఓదాల ఇసుక క్వారీలో పాలకవర్గం తీర్మానం మేరకు గ్రామపంచాయతీ పరిధిలోగల అన్ని వార్డుల్లో అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి తాము తీర్మానాలు చేసుకున్నట్లుగా గ్రామస్తులు పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత సంవత్సరం నుంచి లారీలలో,కట్టు పరద, ఇసుక నేర్పే తదితర పనులు చేయడానికి మల్లారం గ్రామంలో 10 వార్డులు ఉన్నాయి, ఇసుక క్వారీ లో ఇసుక నేర్పి పరద కట్టుటకు పని చేయుటకు రోజుకు ఒక వార్డు చొప్పున వార్డు పరిధిలోని కూలీలు వెళ్లుటకు గ్రామపంచాయతీ లోని సర్పంచ్, ఉపసర్పంచ్,ఎంపీటీసీ,వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. దీనికి మల్లారం పరిధిలోని రావులపల్లి గ్రామస్థులు కొందరు మా గ్రామంలో దినసరి కూలి పని చేసుకునే వాళ్ళు ఎక్కువ మంది ఉన్నారు మాకు ఇంకొక రోజు అదనంగా కావాలని అడిగితే మానవత దక్పథంతో ఆలోచించి వారికి అదనంగా ఒకరోజు అంటే మొత్తం 2రోజులు అవకాశం ఇచ్చి సమన్యాయం చేయడం జరిగిందని చెప్పారు. ఇదే క్రమంలో మల్లారంలో ప్రారంభమైన మరో ఇసుక క్వారీ -2లో కూడా గతంలో తీర్మానించిన విధానంగా యధావిధిగా రోజుకో వార్డు వారిగా పనులు చేయాలి, కానీ కొంతమంది వక్తులు స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా రాజకీయం చేస్తూ రావులపల్లి గ్రామ కూలీలను తప్పుతోవ పట్టించడం సరికాదన్నారు. రావులపల్లి కూలీలు మాకు కొత్తగా ప్రారంభం అయిన మల్లారం ఇసుక క్వారీ -2 మాకు కావాలని దౌర్జన్యం చేయడం సరికాదన్నారు.ఆదివాసులుకు అన్యాయం జరుగుతుందని తప్పుడు ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. మల్లారం గ్రామంలో కూడా ఆదివాసుల వున్నారు కాబట్టి ఇందులో ఆదివాసుల అని పేరు తీసుకొచ్చి రాజకీయం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చెద మహేష్,చింతల మధునయ్య, చింతల మహేష్, చెద సదయ్య, చింతల మల్లేష్, చెద రాకేశ్ ,చెద రామయ్య, గొట్టం హనుమంతు, రాజసమ్మయ్య, కొత్తపల్లి చంద్రయ్య, చింతల సమ్మయ్య పాల్గొన్నారు.



దనసరి సూర్య పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన వెంగళ ప్రమీల సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు దనసరి సూర్య పరామర్శించి ఓదార్చారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.





అందరి కషితో జిల్లా అభివద్ధి పథంలో పయనిస్తుంది

- జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ప్రతి గ్రామ పంచాయతీ పరిధి లో ప్రజా ప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది కృషి వల్ల అన్ని గ్రామ పంచాయతీలో అభివృద్ధి సాధించామని జిల్లా ఎస్ కష్ణ ఆదిత్య అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్వచ్ఛ భారత్ మిషన్ రెండు గుంతల మరుగుదొడ్ల నిర్మాణం పై అవగాహన శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తండాలు ఇప్పటికే అభివృద్ధిలో ప్రగతి సాధించాయన్నారు. మిషన్ భగీరథ వైకుంఠధామాలు, సెగ్రి గేట్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు ఇంటింటికి మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో ప్రతి గ్రామంలో నిర్మించుకున్నామని తెలిపారు. వేసవి మూడు నెలల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నివారణ తప్పకుండా పాటించాలని సూచించారు ప్రతి ఒక్కరి బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాలు పెంచే విధంగా పాటుపడాలన్నారు. రోడ్లకు ఇరువైపులా నాటిన చెట్లను సంరక్షించుకోవాలన్నారు. వర్మి కంపోస్ట్ సోఫిట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమలు నిలువ లేకుండా జాగ్రత్తలు వహించేలా ప్రతి గ్రామ పంచాయతీ ప్రగతి నివేదిక పారదర్శకంగా రూపొందించాలన్నారు. డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ కె వెంకయ్య, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ మై మున్నిస, డిఎల్పిఓ దేవరాజ్, మండల పంచాయతీ అధికారి రహీం, తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా డబుల్ ఇండ్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు సాగుగా చూపిస్తూ కొంతమంది దళారులు అమాయకుల ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దష్టికి వచ్చిందని, దళారులకు ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, పూర్తి ఉచితంగా అర్హులను నిబంధనల మేరకు పారదర్శకంగా ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించడం జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రజలు లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని డబ్బులు చెల్లించవద్దని, డబ్బుల కోసం ఎవరైనా మోసగించాలని చూస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఆయన సూచించారు.

స్వచ్ఛభారత్ మిషన్ రెండవ దశ అమలుపై శిక్షణ

నవతెలంగాణ- కాటారం

స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ దశములపై మూడు రోజుల శిక్షణ తరగతులను ఎంపీపీ పంతకాని సమ్మయ్య సోమవారం ప్రారంభించారు. పంచాయతీలలో స్వచ్ఛభారత్ పూర్తిగా అమలు చేయాలని అన్నారు. మొదటిరోజు శిక్షణ తరగతులు భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ దశలో చేయవలసిన వివిధ రకాల కార్యక్రమాలు ఓడిఎఫ్ సుస్థిరత, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ వ్యర్థ నీరు, ప్లాస్టిక్ వ్యర్థల నిర్వహణ గురించి జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ మంద వెంకటేష్ వివరించారు. గ్రామపంచాయతీలో చేయవలసిన సానిటేషన్ ప్లాన్ గురించి భాస్కర్ రెడ్డి వివరించారు. రెండవ రోజు గ్రామ సందర్శన, గ్రామ శానిటేషన్ ప్లాన్, ఇంకుడు గుంత, మరుగుదొడ్డి గురించి టెక్నికల్ ట్రైనింగ్ పై శిక్షణ ఇవ్వనున్నారన్నారు. మూడవరోజు గ్రామ పంచాయతీ సానిటేషన్ ప్లాన్ తయారుచేసి మండలంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచులు రఘురాం నాయక్, జంగిలి నరేష్, అశోక్ కుమార్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

వర్మీకంపోస్ట్ తయారీ ప్రక్రియ పూర్తి : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో తడి చెత్త నుండి సేంద్రియ పద్దతిలో వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ చేసే ప్రక్రియ పూర్తయిందని సర్పంచ్ శ్రీపతిబాపు సోమవారం తెలిపారు. సారవంతమైన నెలలు,సేంద్రియ వ్యవసాయానికి వర్మీ కంపోస్ట్ ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ లాభసాటిగా మలుచుకోవచ్చని అన్నారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచుకోవడానికి వర్మీ కంపోస్ట్ ఒక వనరు లాంటిదని అన్నారు. తయారైన వర్మీ కంపోస్ట్ ఎరువును గ్రామ పంచాయతీ ద్వారా వేలం వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి,కారోబార్ గరిగే రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టా భూమి లాక్కున్నారు..న్యాయం చేయాలి

బాధితురాలు పిట్టల వినోద

నవతెలంగాణ- ములుగు

తన సొంత పట్టా భూమిని స్మశాన వాటిక నిర్మాణానికి 20 గుంట లను అక్రమంగా ములుగు గ్రామ పంచాయతీ కబ్జా చేశారని,పనులు నిలిపివేసి న్యాయం చేయాలని పురుగుల మందు డబ్బా తో పిట్టల వినోద అనే మహిళ గ్రామపంచాయతీ ముందు సోమవారం నిరసన తెలిపారు. జీపీ అధికారులు ఇక్కడ కాదు తాహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి తాగామని గ్రామ పంచాయతీ సిబ్బంది అనడం తీరును చూసినా అమ్మాయిల ఆవేదనకు లోనైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. మహిళా బాధను చూసిన కొందరు సిబ్బంది తీరు క్షమించరానిదని, న్యాయపరమైన సమస్యతో బాధపడుతున్న బాధితురాలికి సంబంధించిన అధికారులు తక్షణమే న్యాయం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామంలో వంగరి బత్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ మాజీ చైర్మన్ కొమరం నర్సయ్య, సర్పంచ్ జాజ చంద్రం అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ, ప్రస్తుత బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కాయితి లింగ చారి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి నరసయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ తడాఖా చూపిస్తాం





అధికారంలోకి వచ్చాక గిట్టుబాటు ధర, రూ.2 లక్షల రుణమాఫీ

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్య సేవలు

ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్‌కు రూ.5 లక్షలు ఇస్తాం

ఎమ్మెల్యే ధర్మారెడ్డి పేరులో ధర్మం లేదు

2024లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని వేడుకోలు

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల/ నడికుడ

బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో రాబోయే ఎన్నికల్లో తడాఖా చూపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సోమవారం పరకాల నియోజకవర్గంలోని నడికుడ మండలం కంఠాత్మకూరు గ్రామం నుండి జోడోయాత్ర ప్రారంభమై పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ నడికుడ, పులిగిల్ల, రాయపర్తి, మలకపేట గ్రామాల మీదుగా మలక్‌పేట ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిపో క్రాస్ మీదుగా బస్టాండ్ సెంటర్లో భారీ జన జనసంద్రంతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్లో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సభ జరగగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోకడ రజాకార్ల పోకడను తలపిస్తుందని అన్నారు. నిరుపేదల దోపిడీ ఎజెండాగా ప్రగతి భవన్లో ఉంటూ ప్రజలకు ఎలాంటి అభివద్ధి పథకాలను అందించకుండా వారి బాగోగులను చూడకుండా దరిదాపులకు ఎవరిని రానీయకుండా నియంత ధోరణి అవలంభించడం నియంత నీచ రాజకీయానికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, నాయకులను అణగదొక్కే ధోరణిలో వ్యవహరించడం తెలంగాణ ప్రజలు సహించరన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో పదిసార్లు బడ్జెట్ పెడితే ఆ బడ్జెట్లో నిరుపేదల అభివద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని రూ.23 లక్షల కోట్ల బడ్జెట్ కేసీఆర్ కేటాయించిన తీరు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.

పేదలకు ఇచ్చిన ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచకపోవడం సిగ్గుచేటు అన్నారు. దళితులకు ఇస్తానన్న ఏ ఒక్క హామీని నేటికి నెరవేర్చకపోవడం దళిత అభివద్ధికి అడ్డు మరేది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళితుడే సీఎం అన్నాడు, నిరుపేద దళితులకు మూడెకరాల భూమి అన్నాడు, నిరుపేదలకు ఉద్యోగాలు అన్నాడు, రుణమాఫీ అన్నాడు, డబుల్ బెడ్ రూములు ఇల్లు కట్టిస్తానన్నాడు ఏ ఒక్కటైనా నెరవేర్చడా ...? అని దుయ్యబట్టారు. దళితులే సీఎం కేసీఆర్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ఇచ్చిన సంకల్పంతోనే నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఉందని అన్నారు. హైదరాబాదులో ఐటీ, ఉచిత ఆరోగ్యశ్రీ నిరుపేదలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రతి ఊర్లో గుడి, బడి ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. పరకాల నియోజకవర్గం పోరాటాల గడ్డకు అడ్డా అని ఆ అడ్డాను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులతో కాంట్రాక్టర్ల బినామీ పేర్లతో వేల కోట్లకు పడగలెత్తుతూ అందినంత దోచుకోవడమే తన నైజంగా పరకాలను అడ్డగా మార్చుకున్నాడు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి పేరులో ధర్మం లేదని దోపిడీ మాత్రమే ఉన్నదని ఎద్దేవా చేశారు. పరకాలలో ఇక చల్లా ధర్మారెడ్డి పాలన ముగిసిందన్నారు. రాష్ట్రంలో మరో రజాకారుల పాలనను తపిస్తుందని రాబోయే 2024 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ సోనియా రాజ్యాన్ని తీసుకొచ్చేలా ప్రజలు గెలిపించాలని వేడుకొన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, అంజన్ కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ తీరుపై విమర్శించి ప్రజలను ఆకర్షణ ఆకర్షించే విధంగా మాట్లాడడంతో పాటు రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని జోష్యం చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పరకాల నాయకత్వం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి భారీ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు అధ్యక్షులు పరకాల పట్టణ మండల నాయకులు కటకూరి దేవేందర్ రెడ్డి, స్రవంతి, కొయ్యడ శ్రీనివాస, రూపా చందర్, బుర్ర దేవేందర్ గౌడ్, పంచగిరి జయమ్మ సుమన్, తదితరులు భారీ బహిరంగ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో వారిని అభినందించారు.

సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం నిధులు ఎవరివి

మీకు దమ్ముంటే పోచమ్మ సెంటర్ కు రావాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ ఉపాధి హామీ ఉపాధి హామీ పథకంలో మంజూరైన నిధులతో కూలీలతో పని చేయించకుండా యంత్రాలతో పనులు చేయించుకుంటూ సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారాలు చేస్తారా అంటూ బీజేపీ నేతలు బిఆర్ఎస్ నేతలపై మండి పడ్డారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివద్ధి కోసం నిధులు మంజూరు చేస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆత్మకూరు లో నిర్మాణంచేస్తున్న కాకతీయుల కాలం నాటి సైడ్ డ్రైనేజీని పరిశీలించిన అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పూర్తిసమాచారం తీసుకున్న డాక్టర్ పెసారు విజయచందర్ రెడ్డి వాస్తవాలను మాట్లాడితే కాసులకు కాకతి పడి అమ్ముడు పోయిన బిఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. స్థాయిని మరిచి ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరిన అవకాశ వాదీ విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎవరు కొత్త బిచ్చగాళ్ళు ...ఎవరు గుంట నక్కలో ఆత్మకూరు ప్రజలకు తెలుసనీ అన్నారు. స్థాయిని మరిచి విమర్శిస్తే గుణపాఠం చెప్తామని ఘాటుగా హెచ్చరించారు. మీకు దమ్ముంటే మీ ఎమ్మెల్యేను పోచమ్మ సెంటర్ కు తీసుకువచ్చి అమ్మవారి పై ఒట్టు పెట్టి ఆ నిధులు ఎవరివో చెప్పాలని సవాల్ విసిరారు అక్కడికి బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ పెసారు విజయ్ చందర్ రెడ్డి తో పాటు మేము అందరం వస్తామని అన్నారు.

ఈ సమావేశంలో బీజేపీ ప్రోటోకాల్ కన్వీనర్ ఏదులా పురం శ్రవణ్‌కుమార్, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,ఓబీసీ మండల అధ్యక్షులు వెల్దె సదానందం,మండల ప్రధాన కార్యదర్శి జట్టే మధు,బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బయ్యా మలగం,పిసల సాంబయ్య, బయ్యా సాంబయ్య, గుండెబోయిన రాజు, తోట సునీల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ మెడికల్ కళాశాల వద్ద హైడ్రామా



నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మోహన్ దాస్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ నగరంలో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈక్రమంలో కాకతీయ మెడికల్ కళా శాల వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఏబీవీపీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేఎంసి ముట్టడికి ప్రయత్నించగా అప్పటికే కేఎంసీ ప్రధాన గేటు వద్ద రక్షణ చర్యలు చేపట్టిన పోలీసులు కెఎంసి గేటు వద్దకు వచ్చిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులకు వాగ్వాదం తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకొని వ్యాన్‌లలో ఎక్కించు కొని పోలీస్ స్టేషన్ కు స్టేషన్‌కు తరలించారు. ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన సైఫను కఠినంగా శిక్షిం చడంతో పాటు హెచ్ ఓ డ నాగార్జున, కెఎంసి ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్దాసులపై చర్యలు తీసుకోవాలని ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టాలని పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల నాయకులు నినాదాలు చేశారు.వరంగల్ ఎంజీఎంకూడలిలో బిజెపి తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ప్రీతి మృతికి ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తూ ధర్నాను నిర్వహించారు. చనిపోయిన ప్రీతి వైద్యం చేసినట్లుగా కపట నాటకాలు ఆడిన ప్రభుత్వం అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడిందని ఈ క్రమంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువతులకు, మహిళలకు రక్షణలేకుండా పోయిందని మృతులకు నైతికబాధ్యత వహించి వెంటనే హోంమినిస్టర్ పదవికి రాజీనామా చేయాలని జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కమలాపురం రమేష్ డిమాండ్ చేసారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కమలాపురం రమే ష్ మాట్లాడుతు కాకతీయ మెడికల్ కాలేజీలో పిజి విద్యార్థి డాక్టర్ ప్రీతికి ప్రభుత్వమే నైతిక బాధ్యతలు వహించాలని అన్నారు. మతురాలు తండ్రి పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన సీనియర్ విద్యార్థి సైఫ్‌కు ప్రభుత్వం అండ ఉండడంతో అతనిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. కాలేజీలోని సీనియర్ విద్యార్థులు అందరు జూనియర్ విద్యార్థులను మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న పట్టించుకోక్షపోవడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థుల పై దాడులు,దౌర్జన్యాలు,హత్యలు హత్యాచారాలు పెరిగిపోయాయని అన్నారు. కాలేజీ లో గంజాయి లాంటి మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్న కూడా వారి పై చర్యలు తీసుకోకపోవడంతోనే కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులపై లైంగిక ఎదింపులు పెరిగిపోయాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలం అయిందని ప్రజా ధనాన్ని దోచుకోవడం దాచుకోవడం తప్ప పాలించడం చేతకాదనిమండి పడ్డారు. అసమర్థత ప్రభుత్వాన్ని అంతం చేస్తేనే ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలల్లరా ఇకనైనా మేలుకోండి అని జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కమలాపురం రమేష్ పిలుపునిచారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ నాయకులు పర్వతగిరి రాజు,పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్,సొసైటీ డైరెక్టర్ రేవూరి జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పరికిరాల వాసు,కాంగ్రెస్ జిల్లా నాయకులు బూర రాజేందర్,ఉప్పుల సుదర్శన్,అలువాల రవి,తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి : ప్రీతి మతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థి మతికి కారకులైన డాక్టర్ ను చట్టపరంగా శిక్ష పడే విధంగా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజ నులపై ఈ ప్రభుత్వం చేస్తున్న చిన్న చూపు తగదన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యా ర్థులకు ప్రభుత్వ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, పంతులు నాయక్, యాకూబ్, రవీందర్, లచ్చు నాయక్, మంగ్య నాయక్, వెంకన్న, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.





సంపర్క్ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు కలకలం

రైల్వే జంక్షన్‌లో రైలును తనిఖీ చేసిన పోలీసులు...

బాంబు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు

తప్పుడు సమాచారమిచ్చిన మహిళపై జీఆర్పీ కేసు నమోదు

నవతెలంగాణ-కాజీపేట

తిరుపతి నుంచి హజరత్ నిజాముద్దీన్ కు వెళ్లుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో బాంబు ఉందని ఓ మహిళ ఇచ్చిన సమాచారంతో కాజీపేట రైల్వే జంక్షన్ లో సోమవారం రాత్రిపోలీసులు రైలులో తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీలలోరైలులో బాంబు లేదని తెలడంతో రైల్వే అధికారులు, పోలీసులు ఊపిరి పిల్చుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా పర్కాలకు చెందిన ఓ ప్రయాణీకురాలు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుపతి నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ వరకు ప్రయాణించింది. భోగీలలోని లగేజీలను చూసి అందులో బాంబు ఉన్నదనే భ్రమలో రైల్వే కంట్రోల్ రూంకు సమచారం అందించింది. దీంతో ఆర్పీఎఫ్, జీఆర్పీ, లాఅండ్‌ఆర్డర్ పోలీసులు రైలు కాజీపేట రైల్వే జంక్షను చేరుకోగానే రైలు భోగీలలో బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్ నిపుణులతో దాదాపు అరగంట పాటు తనిఖీలు నిర్వహించారు. రైలులో తనిఖీలు చేసిన పోలీసులకు ఏలాంటి బాంబు ఆనవాలు కనిపించలేదు. రైలులో బాంబు లేకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. రైలులో బాంబు లేదని నిర్ధారించుకున్న పోలీసులకు ఫేక్ కాల్గా భావించారు.

అది ఫేక్‌కాల్ అని పోలీసులు రైల్వే అధికారులు చెప్పడంతో రైలును తిరిగి పంపించారు. కాజీపేట రైల్వే జంక్షన్లో రైలు బోగీలలో పోలీసులు విస్కత తనిఖీలు చెప్పడడంతో ప్రయాణీకులు భయభ్రాంతులకు గురయ్యారు. రైల్వే సెక్యూరిటీ అధికారులకు తప్పుడు సమాచారం. ఇచ్చిన మహిళ పై కాజీపేట జీఆర్పీపోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో రైల్వే ఆర్పీఎస్ ఎఎస్సి శ్రీనివాసరావు, సీఐ సంజీవరావు, జీఆర్పీ సీఐ రాంమూర్తి, లా అండ్ ఆర్డర్ ఎస్సై రవికుమార్, బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్ సిబ్బంది, జీఆర్పీ, ఆర్పీఎఫ్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.